విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 04, ఏప్రిల్- 2024 8 పేజీలు

వైఎస్ షర్మిలారెడ్డి బస్సు యాత్ర ఖరారు

5 నుంచి 13వ తేదీ వరకు పర్యటన

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి బస్సు యాత్ర ఖరారైంది. 5వ తేదీ నుంచి 12వ తేదీ వరకు వైఎస్సార్ జిల్లా కడప లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజక వర్గలోని పలు ప్రాంతాలను పర్యటించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆ పార్టీ నాయకులు వెల్లడించారు. బస్సు యాత్ర షెడ్యూల్‌ను వారు వివరించారు. 5వ తేదీన తొలుత కాశినాయన మండలంలోని అవధూత కాశి నాయనను దర్శించుకుని అనంతరం అక్కడి నుంచి కలసపాడు, పోరుమావిళ్ల, కోడూరు, గోపవరం ప్రాంతాలలల్లో పర్యటిస్తారు. అలాగే 6వ తేదీన బద్వేల్, అట్లూరు, కడప-1 కడప-3, 7వ తేదీన దువ్వూరు, చాపాడు, ఖాజీపేట, మైదుకూరు, బి మఠం, 8వ తేదీన కమలాపురం, వల్లూరు, చెన్నూరు, చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, వీరపునాయునిపల్లె, 10వ తేదీన చక్రాయపేట, వేంపల్లి, వేముల, పులివెందుల, లింగాల, సింహాద్రిపురం, 11వ తేదీన తొండూరు, యర్రగుంట్ల, కొండాపురం, ముద్దనూరు, మైలవరం, 12వ తేదీన జమ్మలమడుగు, పెద్దముడియం ప్రాంతాలల్లో ఎన్నికల పర్యటన చేస్తారని వారు వెల్లడించారు. ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు.

దేశంలో, రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమిదే విజయం

టీడీపీ మండల మైనార్టీ నాయకుడు, మంటపంపల్లె ఎంపీటీసీ సుంకేసుల సుభాన్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : భారతదేశంలోను, ఆంధ్రప్రదేశ్‌లోను ఎన్‌డీఏ కూటమి అయిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల అభ్యర్థులే విజయం సాధిస్తారని ఇందులో ఎలాంటి ధోకా లేదని తెలుగుదేశం పార్టీ మండల మైనార్టీ నాయకుడు, మంటపంపల్లె ఎంపీటీసీ సుంకేసుల సుభాన్ అన్నారు. బుధవారం రాజంపేట బీజేపీ పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌ను స్వగ్రామమైన కలికిరిలో స్వగృహం నందు సుంకేసుల సుభాన్ కలిసి దుశ్శాలువ కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి ఆప్యాయంగా పలుకరించి వచ్చిన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. అనంతరం సుంకేసుల సుభాన్ మాట్లాడుతూ దేశంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వలన ముస్లింలకు ఎలాంటి హాని జరగలేదని కేవలం కొందరు అపోహలు సృష్టిస్తున్నారని మైనార్టీ విద్యార్థులు బాగా చదువుకొని ముందంజలో ఉన్నారన్నారు. అలాగే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన కూటమి విజయం సాధించి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా గెలుస్తాడని ఆయన జోశ్యం చెప్పారు. రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం సాధిస్తారని ఆయన సమైక్యాంధ్రలో ఆయన చేసిన అభివృద్ధి పనులు శ్రీరామ రక్ష అన్నారు. గత టీడీపీ ప్రభుత్వం మైనార్టీలకు మైనార్టీ కార్పొరేషన్, రంజాన్ తోఫా, షాదీముబారక్, షాదీఖానాలు, ఇమామ్‌లు,మౌజన్‌లకు జీతాలు ఇచ్చి మైనార్టీలను అభివృద్ధి చేసిన ఘనత టీడీపీదేనన్నారు. ఇప్పుడు జగన్ ప్రభుత్వం మైనార్టీ సోదరులకు ఏమీ ఇవ్వకుండా మైనార్టీ కార్పొరేషన్‌ను ఖాళీ చేసి రంజాన్‌తోఫా లేకుండా చేసి షాదీఖానాలు లేకుండా మైనార్టీలకు మొండిచేయి చూపించారన్నారు. ఈసారి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రంతుల్లా, పీరయ్య, దస్తగిరి, బాదుల్లా, సుబాన్, ఖాదర్‌బాష, బాబయ్య, ఫకృద్దీన్, మైనార్టీ సోదరులు, ఎన్డీఏ అభిమానులు పాల్గొన్నారు.

నేతల చూపు ఓటర్ల వైపు..గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు

ఎవరి వ్యూహాలు వారివే.! నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు

విశాలాంధ్ర -రాజంపేట: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయ పార్టీల్లో హడావుడి మొదలైంది. ఇప్పటికే రాజంపేట నియోజకవర్గంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ముఖ్య నేతలతో సమావేశాలు నిర్వహిస్తూ తమదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. వైసీపీ రకరకాల పేర్లతో కార్యక్రమాలు చేపడుతూ సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేసుకుంటున్నారు. మరోవైపు ప్రతిపక్ష పార్టీ టిడిపి నేతలు తెలుగు తమ్ముళ్లలో ఉన్నటువంటి అసమ్మతిని తొలగించి పార్టీ కోసం పని చేయాలని మంతనాలు చేస్తున్నారు. గత జనవరి నెలలో పీలేరు లో జరిగిన రా.. కదలిరా బహిరంగ సభ విజయవంతం కావడంతో టిడిపి శ్రేణులు జోష్ మీద ఉన్నప్పటికీ టికెట్ ఆశించిన ఆశవాహులకు అధినేత చంద్రబాబు నాయుడు మొండి చేయి చూపుడంతో నిరుత్సాహానికి లోనయ్యారు.వచ్చే ఎన్నికల్లో టీడీపీ,జనసేన కలిసి పోటీ చేస్తాయని ఇరుపార్టీల అగ్రనేతలు ఇప్పటికే ప్రకటించడంతో రెండు పార్టీల క్యాడర్ బలంగా కనిపించినప్పటికీ నియోజక వర్గంలో ఓటరు నాడి ఎటువైపు అన్న సందిగ్ధం లో ఉన్నారని చెప్పడంలో సందేహం లేదు.తెలుగుదేశం, జనసేన పొత్తులో భాగంగా రాజంపేట నియోజక వర్గంలో టికెట్ ఎవరికి వచ్చినా అందరూ ఒకే తాటిపైకి వచ్చి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని గతంలో చేసిన చేసిన ప్రకటనలు ఆశించిన స్థాయిలో కార్యరూపం దాల్చలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక నాలుగేళ్ల నుంచి స్తబ్దుగా వున్న బీజేపీ నేతలు.. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గం మార్పుతో ఇప్పుడిప్పుడే రోడ్డెక్కి ప్రజా సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో వచ్చిన వైసిపి అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేసి, లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలకే ప్రాధాన్యం ఇస్తున్న వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు నుండి అసంతృప్తి వ్యక్తం వ్యక్తం అవుతోంది. దీనికి తోడు విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచేయడం, నిత్యావసర సరకుల ధరలను నియంత్రించలేకపోవడం, ఆస్తి విలువ ఆధారంగా ఇళ్ల పన్నులు పెంపు, కొత్తగా వసూలు చేస్తున్న చెత్తపన్ను. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పెట్రోల్, డీజిల్ ధరలు ఏపీలో మాత్రమే అధికంగా వుండడంతో నెలవారీ కుటుంబ ఖర్చులు రెట్టింపు అయ్యాయని ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక రహదారుల దుస్థితిపై ప్రతిఒక్కరూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం ఒక చేత్తో పది రూపాయలు ఇస్తూ.. మరో చేత్తో వంద రూపాయలు లాగేసుకుంటున్నదని సంక్షేమ పథకాల లబ్దిదారులంతా అభిప్రాయపడుతున్నారు. ఇటువంటి నేపథ్యంలో అధికార పార్టీ వైసిపి మరో మారు అధికారంలోకి వచ్చేందుకు గడప గడపకు ప్రభుత్వం, నువ్వే మా నమ్మకం జగనన్న, మళ్లీ జగనే ఎందుకు వంటి కార్యక్రమాలను నిర్వహించిన విషయం తెలిసిందే.

టీడీపీ, జనసేన పార్టీల్లో కనిపించని జోష్..

వైసీపీ పాలనపై ప్రజలు అసంతృప్తితో వున్న తరుణంలో

2

వైసిపి నేతల చేతిలో యాదవ యువకుడి బలి

- ♦ భూ కబ్జాదారులకు బలైన శ్రీనివాసులు
- ♦ నిందితులందరూ ఎమ్మెల్యే అనుచరులే
- ♦ పెండ్లిమర్రి ఎస్ఐని సస్పెండ్ చేయాలి
- ♦ సామాన్యులకు రక్షణ లేదు
- ♦ పోలీస్ స్టేషన్లో బైఠాయించిన కుటుంబ సభ్యులు
- ♦ యాదవ కుటుంబానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మద్దతు

విశాలాంధ్ర-కడప రూరల్ : భూ కబ్జాదారులు దౌర్జన్యాలకు రోజురోజుకు పెరుగుతున్నాయని పెండ్లిమర్రి మండలం యాదవపురం గ్రామానికి చెందిన ఆదిమూలం శ్రీనివాసులును నిన్నటి దినం అత్యంత కిరాతకంగా చంపారని నిందితులు అందరు ఎమ్మెల్యే అనుచరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అని వారిని కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా కార్యదర్శిగా గాలి చంద్ర డిమాండ్ చేశారు. బుధవారం పెండ్లిమర్రి మండలంలో హత్యకు గురైన ఆదిమూలం శ్రీనివాసులు శవాన్ని ,ఘటనా స్థలాన్ని పరిశీలించారు అనంతరం బాధితులు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు శ్రీనివాసులు యాదవ్ ను హత్య చేసింది ఎమ్మెల్యే అనుచరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అని వారికి అండగా పోలీసులు వ్యవహరిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైద్య జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా నియోజకవర్గంలో భూ కబ్జాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై దాడులు చేయడం కేసులు పెట్టడం అయినా వినకపోతే అత్యంత కిరాతకంగా చంపేస్తున్నారని ఆరోపించారు. కబ్జాదారులకు వైసీపీ దౌర్జన్యాలకు బీసీ యాదవ కులానికి చెందిన యువకుడు బలి అయ్యాడన్నారు ఆవేదన వ్యక్తంచేశారు. ఆదిమూలం శ్రీనివాసులు యాదవ్ హత్య కు భూ వివాదాలే కారణమని ఎటువంటి డాక్యుమెంట్లు లేకపోయినా పుల్లారెడ్డి వారి కుటుంబ సభ్యులు అనుచరులు గతంలో అదిమూలం శ్రీనివాసులు తండ్రి పేరుతో ఉన్న భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తుంటే రెవెన్యూ మరియు పోలీస్ శాఖ వారు దృష్టికి తీసుకువెళ్ళినా ఎటువంటి ఉపయోగం లేదన్నారు.గతంలో ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజు దగ్గరికి వెళ్లి మా భూమి సమస్య పరిష్కారం చేయాలని కోరగా వాళ్లు పెద్దోళ్ళు ఎమ్మెల్యే అనుచరులు వాళ్లతో పెట్టుకోవద్దు సర్దుకుపోవాలని చెప్పారు. పుల్లారెడ్డి భూమిలోకి దారి లేకపోయినా

2

కలుషిత నీరు తాగి గొర్రెలు మృతి

నిబంధనలు పాటించని ఇటుకల బట్టి యజమానులు

బట్టి యజమానులపై చర్యలు తీసుకోవాలి

బాధితులు, వారి బంధువుల డిమాండ్

విశాలాంధ్ర - చెన్నూరు : అధికారుల నిర్లక్ష్యం, ఇటికల బట్టి యజమానుల అశ్రద్ధ తో గొర్రెల కాపరులు తీవ్రంగా నష్టపోయారు. ఇష్టం వచ్చిన రీతిలో ఇస్తాను సారంగా ఇటుకలబట్టిలను నడుపుతుండడంతో, ఎటువంటి నిబంధనలు పాటించక మూగ జీవాలు బలవుతున్నాయి. వాటిని నమ్ముకుని బతికే కొందరు రోడ్డున పడుతున్నారు. బట్టి లోని కలుషిత నీరు త్రాగి దాదాపుగా 30 గొర్రెలు మృతి చెందాయి. 100 గొర్రెల వరకు ఆ కలుషిత నీరు తాగాయని

2

వైసిపి నేతల చేతిలో యాదవ యువకుడి బలి

(మొదటి పేజీ తరు వాయి)

దౌర్జన్యంగా వెళ్తుంటే వీళ్ళు మృతుడి కుటుంబ సభ్యులు దారి లేదని గతంలో చెప్తే వారిపైకి మచ్చుకత్తులు గొడ్డళ్లు తీసుకొని చంపుతామని బెదిరించారు. ఈ విషయాన్ని పెండ్లిమర్రి పోలీసులకు చెప్పగా వారు పెద్దోళ్లతో మీరు సర్దుకుపోవాలి గొడవ వద్దని చెప్పారు. పెద్దోళ్ళు అంటే ఎవరు అనే బాధితులు అడిగితే ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మనుషులు వాళ్లతో పెట్టుకోవద్దు మీరు తక్కువ కులం వాళ్ళు అని చెప్పి బాధితులను పోలీసులు బెదిరించారు. నిన్నటిదినం ఆదిమూలం శ్రీనివాసులు హత్యకు గురి అయ్యాడు. ఘటన స్థలానికి వచ్చిన ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి గ్రామస్తులను వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి అసలైన నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నాడు. ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి నిందితుల సొంత ఇంటిలో బాడుగ లేకుండా అన్ని సౌకర్యాలు పొందుతూ కుల అభిమానంతో నిందితులను తప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఇటువంటి ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేసి ఉన్నత అధికారులతో న్యాయ విచారణ జరిపించి నిందితులను కఠినముగా శిక్షించాలని కోరారు. ఈ హత్యకు మూల కారణమైన భూవివాదం పరిష్కారం చేయని రెవెన్యూ అధికారులను పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి.చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కేసీబాదుల్లా, వి.గంగా సురేష్,మృతుడి కుటుంబసభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కలుషిత నీరు తాగి గొర్రెలు మృతి

(మొదటి పేజీ తరు వాయి)

గొర్రెల కాపరులు చెబుతున్నారు. విషయం తెలిసిన పశువైద్యాధికారి ఉపేంద్ర సంఘటన స్థలానికి చేరుకుని మిగిలిన వాటికి వైద్యం అందించారు. బుధవారం ఉదయం ఈ విషాద సంఘటన జరిగింది. పెండ్లిమర్రి మండలం నాగాయపల్లి, గోపరాజుపల్లి, ఏరాసుపల్లి గ్రామాలకు చెందిన కొంతమంది గొర్రెల కాపరులు గొర్రెలను మేపుకుంటూ బుధవారం చెన్నూరు సబ్ స్టేషన్ వెనకవైపుగా వస్తూ అక్కడ ఉన్న ఇటుకలు బట్టి దగ్గర ఇటికలు వేసేందుకు కలిపి ఉన్న గుంతలోని నీరు త్రాగి గొర్రెలు మృతి చెందాయని గొర్రెల కాపరులు తెలిపారు. 30 గొర్రెలు వరకు మృతి చెందాయని ఇంకా కొన్ని అపస్మాలుగా స్థితిలో ఉన్నాయని తెలిపారు. దాదాపుగా మూడు లక్షల పైన నష్టం చేకూరిందని బాల గంగయ్య, గంగిరెడ్డి, గంగరాజు, చిట్టిబాబు, వీరాంజనేయులు, ప్రసాదులు తెలిపారు. మేము కౌలుకు గొర్రెలు తీసుకున్నామని మా కర్మకి ఇలా జరిగిందని మాకు న్యాయం చేయాలని వారు కోరారు. అక్కడికి వచ్చిన ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, రాష్ట్ర డైరెక్టర్ శ్రీ లక్ష్మి ని న్యాయం చేయాలని వారు కోరారు. న్యాయం జరిగేలా చూస్తామని వారు తెలిపారు.

మార్పు రావాలి మాధవి గెలవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వచ్చే ఎన్నికల్లో మార్పు రావాలి మాధవి గెలవాలంటూ కడప నగరంలోని 32. డివిజన్ హబీబుల్లా వీధిలో గురువారం కోట విజయ లక్ష్మి.నగర తెలుగు వాణిజ్య విభాగం అధ్యక్షురాలు. బాబు గారి సూపర్. 6.డోర్ టు డోర్ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. సంక్షేమాల ముసుగులో కబ్జాలకు పాల్పడుతున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలో ప్రజల నిలబెడతారని ఆమె తెలిపారు. కడప నియోజకవర్గ అభ్యర్థి మాధవి రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరామన్నారు. రాష్ట్రంలో వ్యాపారస్తులను నట్టేట ముంచేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. వ్యాపారస్తులపై టాక్స్‌ల రూపంలో వ్యాపారస్తులను దోచుకుంటున్నారని వాపోయారు. చివరకు చెత్తపై కూడా పన్ను వేయడం దారుణమన్నారు. మా నాయకులు చంద్రబాబు నాయుడు సూపర్ 6 మహిళలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్రవాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి సానపురెడ్డి రవిశంకర్ రెడ్డి. ప్రేమకుమార్ పాల్గొన్నారు.

తెదేపా డీఎన్ఏ బీసీలు.. బీసీలకు జగన్ వెన్నుపోటు

టీడీపీ అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి ఉద్ఘాటన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : బీసీలు..బీసీల గుండెల్లో తెదేపా..జయహో బీసీ అని తెదేపా కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణచైతన్య రెడ్డి ఉద్ఘాటించారు. నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన వీరపునాయునిపల్లెలో బుధవారం జయహో బీసీ సభ జరిగింది. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ బీసీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించడం, స్థానిక సంస్థల్లో తెదేపా కల్పించిన రిజర్వేషన్లను తగ్గించడం జరిగిందన్నారు. బీసీల ప్రాధాన్యాన్ని 24 శాతానికి తగ్గించి 16,800 రాజ్యాంగ పదవులను రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదరణ పథకాలను నిలిపివేయడం బీసీ ద్రోహం కాదా అని వైకాపాను చైతన్య సూటిగా ప్రశ్నించారు. వెనుకబడిన వర్గాల వెన్నువిరిచిన జగన్‌కు బీసీల పేరెత్తే అర్హత లేదని చైతన్య మండి పడ్డారు. బీసీలకు జగన్ వెన్నుపోటు పొడిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా పాలనలో 26 మంది బీసీ నాయకులను చంపేశారని, 2650 మందిపై అక్రమ కేసులు బనాయించారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. తెదేపా హయాంలోనే బీసీలకు సముచిత స్థానం లభించిందని చైతన్య గుర్తుకుతెచ్చారు. జరగనున్న ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గాలు తమకు అండగా నిలవడం ద్వారా టీడీపీ విజయానికి కృషి చేయాలని కృష్ణచైతన్య అభ్యర్థించారు. బీసీ నాయకులు ప్రసంగించడంతో పాటు తెదేపాకు అండగా ఉంటామని సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

కార్యకర్తలు అభిమానుల ఉత్సాహం మధ్య మండిపల్లి సుగవాసి ప్రచారం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాయచోటి పట్టణం మాసాపేటలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ఇరువురు కలిసి మాసాపేటలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. వారిద్దరికీ ప్రజలు మంగళహారతులు, పూల దండలు,బాణ సంచాలతో ఘనస్వాగతం పలికారు. వేలాది మంది జనం మధ్య గడపగడపకు తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ స్థానాన్ని, రాజంపేట పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముందుకు సాగారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ శ్రీకాంత్ రెడ్డి,అస్తులు పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ రాయచోటి అభివృద్ధిలో చూపలేదన్నారు ఇసుక మాఫియా,లిక్కర్ మాఫియాలో దాచుకొని దోచుకున్నారన్నారు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాయిచోటిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కూటమి కార్యకర్తలు, మండిపల్లి సుగవాసి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలసిన శ్రీనివాసులరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అమరావతిలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనాని కడప టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి కలిసి కడప జిల్లా లో ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులపై ఫిర్యాదు చేశారు.

అపోహలు నమ్మొద్దు..ఉమ్మడి అభ్యర్థి భాస్కర్‌ను గెలిపించుకుందాం-టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలో కొంత మంది కార్యకర్తలు నాయకులు అభ్యర్థి విషయంపైన తప్పు దోవ పట్టిస్తు న్నారు. ఎవరి మాటలు నమ్మ వద్దు ఉమ్మడి అధిష్టానం అధ్య క్షులు నారా చంద్రబాబు నాయు డు (టిడిపి), దగ్గుబాటి పురం ధేశ్వరి (బిజెపి), కొణిదెల పవన్ కళ్యాణ్ (జనసేన) వారు ఎంపిక చేసిన ఉమ్మడి అభ్యర్థి యనమల భాస్కర్ రావును గెలిపించు కుందామని టిడిపి సీనియర్ నాయకులు కస్తూరి విశ్వనాధనాయుడు, మాచినేని విశ్వేశ్వరనాయుడు, కమతం నాగరాజ,కాపు నాయకులు పివిఎస్ మూర్తి పిలుపునిచ్చారు. బుధవారం టిడిపి అధ్వర్యంలో పుల్లంపేట మండల కేంద్రంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిష్టాన వర్గం ఆదేశాల మేరకు కట్టుబడి పని చేయాలన్నారు. ఉమ్మడి అభ్యర్థి యనమల భాస్కర్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. జనసేన అభ్యర్థిని మన ఎదురుగా పెట్టుకొని అభ్యర్థి ఎవరని నియోజకవర్గంలోని కార్యకర్తలు నాయకులు ఆలోచన చేసే దౌర్భాగ్య స్థితిలో ఉన్నారన్నారు. 144 టిడిపి అసెంబ్లీ సీట్లకు జనసేన పార్టీ మద్దతు ఇస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో జనసేన పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన ప్రధాన భాధ్యత మన అందరిపైన ఉందన్నారు. అభ్యర్థి పై అపోహలను తొలగించి, ఎన్నికల పై దిశానిర్దేశం చేశారు. ఎన్నికలు 39 రోజులు మాత్రమే ఉన్నాయి. ప్రతి నిమిషం చాలా విలువైనదన్నారు. ప్రచారాలను వేగవంతం చేయాలని కోరారు. ఈ ఆత్మీయ సమావేశంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు సుధాకర్ నాయుడు, రామచంద్రనాయుడు, చంద్రశేఖర్, గడికోట సుబ్బరాయుడు, కెజెపి రెడ్డెయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వేములవాండ్లపల్లిలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : మండలంలో దప్పేపల్లి గ్రామపంచాయతీ వేముల వాండ్లపల్లె ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థులు పాటలు, డాన్స్ మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు తిధి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు

(మొదటి పేజీ తరు వాయి)

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న ప్రజా గళం బహిరంగ సభలకు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు జనం నుంచి అనూహ్య స్పందన వస్తున్నప్పటికీ టిడిపి జనసేన నేతల్లో జోష్ కనిపించలేదని కార్యకర్తలు పేర్కొంటున్నారు. వైసీపీ పాలనలో తాము పడుతున్న ఇబ్బందులు, సమస్యలను లోకేష్ కు చెప్పుకుని, గోడు వెల్లబోసుకున్నారు. మరో మూడు నెల్లో టీడీపీ-జనసేన పార్టీల ప్రజాప్రభుత్వం ఏర్పడుతుందని,అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని యువ నేత భరోసా ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేస్తాయని, లోకేశ్ పాదయాత్రలో పాల్గొని సంఘీభావం ప్రకటించాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునివ్వడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో పాలుపంచుకున్నారు. టీడీపీ-జనసేన శ్రేణులు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి నడుస్తూ వచ్చే ఎన్నికల్లో అన్ని సీట్లలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లేందుకు నిరుత్సాహంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు పిలుపు మేరకు ప్రజా సమస్యలపై టీడీపీ శ్రేణులు నిరసనలు, ధర్నాలు నిర్వహించారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి', 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరుతో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా జనసేన టిడిపి నాయకులు కృషి చేస్తున్నారు. ఇటువంటి తరుణంలో రానున్న ఎన్నికల్లో ఓటర్లు ఎవరు వైపు మొగ్గు చూపుతారనేది అంత పట్టడం లేదు. దీంతో ప్రధాన పార్టీ నేతలు ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేపడుతున్నారు.

పెన్షన్స్ కోసం ఎదురుచూపులు-నేటి నుండి 6వ తేది వరకు
గ్రామ వార్డు సచివాలయం వద్ద పంపిణీ.. మొత్తం పింఛన్‌లు 5083

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని పలు గ్రామాలు వారిగా గ్రామ పంచాయతీల వారిగా వృద్ధులకు, వికలాంగులకు ప్రభుత్వం పంపిణీ చేసే పింఛన్లు నేటి నుండి సచివాలయం సిబ్బంది ద్వారా పంపిణీ చేస్తారని డి.నేలటూరు పంచాయతీలో పింఛన్లు 266, అమౌంట్ 792000, డిరసవంచ పంచాయతీలో పింఛన్స్ 380, అమౌంట్ 1101000, గొడ్లవీడు పంచాయతీకి పింఛన్లు 253అమౌంట్ 746500, మల్లెపల్లె పంచాయతీకి పింఛన్లు 602,అమౌంట్ 1744000, ముడమాల పంచాయతీకి పింఛన్లు 378 అమౌంట్ 1116500, మున్నెల్లి పంచాయతీకి పింఛన్లు 236 అమౌంట్ 690500, పలుగురాళ్ల పంచాయతీ పింఛన్లు 539 అమౌంట్ 1588500, రేకులకుంట సచివాలయం-1 పంచాయతీకి పింఛన్లు 302 అమౌంట్ 881000, రేకులకుంట-2 సచివాలయానికి పింఛన్లు 194, అమౌంట్ 573500, సోమిరెడ్డిపల్లె సచివాలయం-1 పింఛన్లు అమౌంట్ 1998500, సోమిరెడ్డిపల్లె-2 సచివాలయం పింఛన్లు 367 అమౌంట్ 1105500, సోమిరెడ్డిపల్లె సచివాలయం-3 పింఛన్లు, అమౌంట్ 1090000, టి.చౌదరవారిపల్లె పంచాయతీకి పింఛన్లు అమౌంట్ 847000, తోట్లపల్లె పంచాయతీకి పింఛన్లు 246 అమౌంట్ 715000. 14సచివాలయాల్లో పింఛన్స్ మొత్తం 5083, అమౌంట్ 14989500గ్రామ వార్డు సచివాలయాలలో పంపిణీకి సిద్ధం చేసినట్లుగా సచివాలయం సిబ్బంది ద్వారా పంపిణికి వేసవిని ఉద్దేశించి కొన్ని పంచాయతీలో చలువపందిళ్లు, మంచినీరును ఏర్పాట్లుచేశారు. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6వరకు పంపిణి చేస్తారు.

ఎన్నికల ప్రచారంలో భూపేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు ఎన్నికల ప్రచారంలో కడప టిడిపి పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరోసారి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. 1వ వార్డులో తమకు అపూర్వస్వాగతం లభించిందని, సూపర్ సిక్స్ పథకం ద్వారా 18సంవత్సరాలు ప్రతి మహిళకు నెలకు రూ.1500, తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15వేలు అందించడం జరుగుతుందని, రైతు లకు పాస్ బుక్ ఉంటే చాలు సంవత్సరానికి రూ.20వేలు, నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3వేలు, యువగళం ద్వారా యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అదేవిధంగా కడప జిల్లాకు స్టీల్ ప్లాంట్ రావాలన్న ధృడసంకల్పంతో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా స్టీల్ ప్లాంట్‌ను నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్‌లు ఆసం రఘురామిరెడ్డి, వీఎస్ ముక్తియార్, కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కౌన్సిలర్ మునీర్, ఈవి సుధాకర్ రెడ్డి, జనసేన నాయకులు సుంకర మురళీ, జీలాన్, బిజెపి నాయకులు రాఘవేంద్రారెడ్డి, శివకళ్యాని, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి



విశాలాంధ్ర-రాయచోటి:బుధవారం సాయంత్రం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరి మిట్ట దగ్గర ఉండే "లాల్ మసీద్"దగ్గర మైనారిటీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారి పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భగభగమంటున్న భానుడి ప్రతాపం

విశాలాంధ్ర-కాశినాయన :రోజురోజుకీ పెరుగుతున్న ఎండలకు మనుషులతో పాటు మూగజీవాలు అల్లాడుతున్నాయి ఇటీవల కాలంలో నాలుగు నుంచి ఐదు రోజుల మధ్యలో అధిక ఉష్ణో గ్రతలు కూడా నమోదయ్యాయి. ఈ విధమైనటువంటి ఎండలతో రాష్ట్రం నిప్పుల కొలిమిలాగా మారింది సాయంత్రం ఐదు గంటలు దాటిన ఎండ తీవ్రత తగ్గడం లేదు. దీనికి తోడు పూర్తిగా ఇంకి పోయిన జలాశయాలు చెరువులు బావులు, చుక్క నీరు కూడా లేకుండా దర్శనమిస్తున్నాయి ఈ పరిస్థితుల్లో పెంపుడు జంతువుల సంరక్షణ కొంతవరకు సాధ్యమవుతుంది యాజమాన్య పెంపుడు జంతువుల సంరక్షణ పద్ధతులు పాటించి కొంతవరకు ఉపశ మనం కలిగించవచ్చు ఇందుకు పూర్తిగా భిన్నంగా అడవి జం తువుల పరిస్థితి చెట్లు యండి ఆహారము లేక దీనికి సమా తరంగా నీరు కూడా లేని దుస్థితిలో ఉన్నాయి. ఆహారం పూర్తిస్థాయిలో లభించును నీరు సమృద్ధిగా లభించిన ఎడల జీవులు కొంతవరకు మనుగడ సాగించవచ్చు. నీరు ఆహారము రెం డు లేని పరిస్థితిలో అడవి జంతువులు ఉన్నాయి. దట్టమైన నల్లమల అడవి ప్రాంతంలో ఎక్కడ కూడా నీటి జాడ కూడా కనిపించడం లేదు భూగర్భ జలాల నీటిమట్టం కూడా గరిష్టంగా పడిపోయింది చుక్క నీరు కోసం అడవి జంతువులు అలా ఆడుతున్నాయి ఈ క్రమంలో నంది టీవీఎస్ షోరూం యజమాని బసిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జ్యోతి రహదారి వెంబడి తొట్లు మంచినీటితో ఏర్పాటుచేసి ట్యాంకర్ తో నీరు అందించే కార్యక్రమం చేపట్టారు.

నిరుద్యోగులను మోసం చేసిన జగన్‌కు ఓటమి తప్పదు
- ఎన్నికల కోసం ఉద్యోగ నోటిఫికేషన్ లు
- పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఐదు సంవత్సరాల కాలంలో సియంగా ఉన్నా జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ యువతను దారు ణంగా మోసం చేశారని,యువత సంఘటితమై ప్రస్తుత వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న నిరుద్యోగ యువతను కోరారు.బుధవారం రాయ చోటి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ప్రక్కన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫ్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ...గత ప్రభుత్వాలన్ని వారి కాలంలో డియస్సి నోటిఫికేషన్ లు విడుదల చేశారని,డియస్సీ నిర్వహిం చని ప్రభుత్వం ఒకే ఒకటి జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో 20 వేలకు పైగా వున్నా టీచర్ ఉద్యోగాలు ఉంటే 6500 మాత్రమే నోటిఫికేషన్ లో చూపారని, ప్రధానమైన నోటిఫికేషన్ లు అన్ని ఎన్నికలకు చివరి మూడు నెలల కాలంలో ఉద్యోగ నోటిఫికేషన్ లు విడుదల చేశారని యూనివర్సిటీ, ట్రిపుల్ఐటి,జెఎల్,డిఎల్ ఇలా వేరు,వేరు ఉద్యోగాలకు నోటిఫి కేషన్ లు విడుదల చేసిన ప్రభుత్వం వాటికి భారీగా ఫీజులు పెట్టి కొట్లాది రూపాయలు నిరుద్యోగుల నుండి వసూలు చేసింద న్నారు. ఈ నోటిఫికేషన్ లు అన్ని ఫీజుల దబ్బుల కోసం అని నిర్ధారణ అయిందన్నారు.పాదయాత్ర సమయంలో జగన్ ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండరన్నారు,ఒక్కటి లేదు. జీవో నెంబర్ 77 తెచ్చి,పేద మధ్య తరగతి విద్యార్థులకు పీజీ,ఎంబిఏ, ఎంసిఏ,ఎంటెక్ ఇలా ఉన్నత చదువులకు దూరం చేసాడుని ఫీజు రియింబర్స్ మెంట్,స్కాలర్ షిప్ లను విద్యార్థు లకు,కాలేజీలకు సక్రమంగా ఇవ్వక ఇబ్బంది పెట్టాడు,అమ్మఒడి ఇద్దరు పిల్లలుంటే ఒక్కొక్కరికి 15 వేల చొప్పున అన్నాడు, చివరకు ఒకరికే ఇచ్చి అది కూడా 13 వేలకు తగ్గించి ఈ విద్యా సంవత్సరం ఇవ్వలేదన్నారు. అందుకే యువత,విద్యార్థులు సంఘటితమై జగన్ ప్రభుత్వాన్ని ఓడించాల్ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు జిల్లాకార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్, పిడియస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి గణేష్,పిడియస్‌యు నాయకులు విగ్నేష్ పాల్గొన్నారు.

వైసీపీని ఆదరించండి..చైర్మన్ హర్షవర్ధన్



విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరగనున్న ఎన్నికల్లో వైసీపీని ఆదరించడం ద్వారా అభ్యర్థుల విజ యానికి భాసటగా నిల వాలని ఎర్రగుంట్ల మున్సి పల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని తిప్పలూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల టిసంకేసుల గ్రామంలో ఆయన స్థానిక పార్టీ శ్రేణులతోకలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎంపీగా అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డిని మరోమారు గెలిపిం చాలని వినతి చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లు వెంకటమోహన్‌రెడ్డితో పాటు సహదేవరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సుబ్బారెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-రాయచోటి:ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయి వడగాల్పులు వీస్తున్న నేపథ్యంలో విద్యార్థులు వేసవి తాపానికి గురికాకుండా ఉండడానికి "వాటర్ బెల్ " రక్షణగా ఉంటుందని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. పాఠ శాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "వాటర్ బెల్ " కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు ఎండ వేడిమితో డీహైడ్రేషన్ కు గురికాకుండా ఉండేందుకు" వాటర్ బెల్ " కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. విద్యార్థులు పాఠశాలలో రోజుకు మూడు సార్లు క్రమం తప్పకుండా నీరు త్రాగేలా (ఉదయం 8:45, 10:05, 11:50 గంటలకు)" వాటర్ బెల్" ను మోగించడం జరుగుతుందన్నారు. రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ అందించిన సమాచారం మేరకు సూర్య తాపం నుంచి విద్యార్థులు ఉపశమనం పొందేందుకు, ఆరోగ్యం గా ఉండేందుకు విద్యాశాఖ దృష్టి సారించిందన్నారు. బయట కూల్ డ్రింక్స్, ఐస్ క్రీములు తీసుకోవడం మంచిది కాదని, పండ్ల రసాలను త్రాగాలని విద్యార్థులకు సూచించారు. ఇంటిదగ్గర పిల్లలు తగినన్ని నీళ్లు తాగేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవా లని సూచించారు . గంట కొట్టి విద్యార్థులచే నీళ్లు తాగించే నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థు లతో పాటు జిల్లా సైన్స్ ఆఫీసర్ మార్ల ఓబుల్ రెడ్డి, ఉపాధ్యా యులు రెడ్డయ్య రెడ్డి, నబి రసూల్ ,విజయ సారధి రెడ్డి, వెంకట్రామరాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సాయుధ బలగాలతో శెట్టిగుంటలో ఫ్లాగ్‌మార్చ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు రాజంపేట డిఎస్పి వివిఎన్ కె. చైతన్య ఆధ్వర్యంలో బుధ వారం శెట్టిగుంట గ్రామంలో అర్బన్ సిఐ టి.బాబు పర్య వేక్షణలో పోలీసులు కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వ హించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్ని కలను ప్రశాంతంగా నిర్వహించేందుకు స్థానికులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు తామున్నామని భరోసా ఇస్తూ కవాతు నిర్వహించామన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద అక్రమాలకు పాల్పడితే వీపు విమానం మోత మోగుతుందన్నారు. ఓటింగ్ రోజున కొత్త వ్యక్తులు సంచరించినా, దొంగ ఓట్లు వేయడానికి ప్రయత్నించినా వెంటనే పోలీసులకు రహస్య సమాచారం అందించి సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఎస్ఐ డా.నాయక్, హెడ్ కాని స్టేబుల్ కాటమయ్య, సుధాకర్‌రాజు, కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, ఈశ్వరయ్య, కేంద్ర సాయుధ బలగాలు కవాతులో పాల్గొన్నారు.

అనుమానస్పదంగా వ్యక్తి మృతి

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రా నికి సమీపం లోని పాలిమేరపల్లె పంచాయతీ గుంత రాచపల్లి చెరువులో అను మానాస్పదంగా కొండమల్ల ఈశ్వరయ్య (55) మృతి. చెంది నట్లు గ్రామస్తులు పోలీ సులకు సమాచారం తెలియజేయడంతో హుటాహుటిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. డి.ఎస్.పి మహబూబ్ బాషా సిఐ తులసీరామ్ ఎస్ఐ హుస్సేన్ తోపాటు ప్రత్యేక టాక్స్ పాండ్ పిలిపించి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే సంబేపల్లి మండలానికి చెందిన ప్రకాష్ నగర్ కాలనీ,ఊటపాలెంకు కొండమల్ల ఈశ్వరయ్యగా గుర్తించారు. సోమవారం రాత్రి చింతకోటమ్మ తిరునాల సందర్భంగా మండలానికి వచ్చినట్లు తెలిపారు.

టీడీపీ నుండి వై సీపీ లోనికి 80 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఐటిఐ సర్కిల్ నందు ఉన్న ఎస్ఎల్ఆర్ కళ్యాణ మండపం నందు నాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం బుధ వారం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్బి.అంజాద్ భాషా హాజరైయారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో టిడిపి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సుమారు 80 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి గురుమూర్తి, బాబు, రవి, కృష్ణ, తేజ, ప్రసాద్, సుదర్శన్, వారి మిత్రులు కుటుంబ సభ్యులు చేరినారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నారపురెడ్డి సుబ్బారెడ్డి రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ సునీల్ కుమార్ కార్పొరేటర్లు రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, అలీ అక్బర్, చాక్లెట్ గౌస్, అజ్మతుల్లా , మహమ్మద్ షఫీ, నాయకులు మున్నా, రమేష్ రెడ్డి, కోలాకొండయ్య, జహీర్, తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట మున్సిపాలిటీ ప్రజలకు ముఖ్య గమనిక

కమిషనర్ రాంబాబు వెల్లడి

విశాలాంధ్ర-రాజంపేట: రాజం పేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ప్రజలు 2023-24 ఆర్థిక సంవత్సరానికి చెల్లించే పన్నులు ఆన్లైన్ ద్వారా కానీ మున్సిపల్ ఆఫీస్ లో కౌంటర్ వద్ద పన్నులు చెల్లించి రసీదు పొందాలని కమిషనర్ రాం బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొంత మంది అపరిచిత వ్యక్తులు 8125761327 ఫోన్ నెంబర్ నుండి వ్యాపారస్తులకు ఫోన్ చేసి ఇంటి పన్నులు, ఖాళీ స్థలాలకు సంబంధించిన పన్నులను 9966916639 ఫోన్ పే నెంబర్‌కు చెల్లించాలని చెబుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి మున్సిపల్ కార్యాలయంలో పన్నులు చెల్లించాలన్నారు.

పింఛన్ల కోసం పండు టాగులకు తప్పని తిప్పలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి మండలం సిబ్యాల గ్రామంలో గువ్వల హరిజనవాడలో జిల్లా బీసీ నాయకులు విజయభాస్కర్ పర్యటించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వతాతలను పలకరించగా వాళ్లు చాలా బాధగా అయ్యా మా ఊర్లో వాలంటీర్లు 1వ తేదీ ఉదయం ఐదు గంటలకే మాకు ఇంటి తలుపుతట్టి పింఛన్ డబ్బులు ఇచ్చేవారు. ఈ చంద్రబాబు నాయుడు ఇలా చేయడం వలన మాకు చాలా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది మంచాల మీద పడు కున్న వాళ్ళు ఉన్నారు గుడ్డి వాళ్ళు ఉండారు నడవలేని వాళ్ళు ఉండారు వీళ్లం దరూ కూడా పంచాయత్ ఆఫీస్ దగ్గరకి వెళ్లి మేము పింఛన్ డబ్బులు తెచ్చుకునే పరిస్థితిలో లేము కాబట్టి మాకు జగనన్న పరిపాలనే బాగుంది వాలంటరీ వ్యవస్థ బాగుంది ఈ దుర్మార్గుడు చంద్రబాబు నాయుడు మా ముసలి వాళ్ళ పైన గుడ్డి వాళ్లపైన కుంటివాళ్లపైన ఇంతగా పగ పడతాడని మేము ఎప్పుడు అనుకోలేదయ్యా ఈ విధంగా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేసినందుకు మా ఉసురు చంద్రబాబు నాయుడుకి తప్పక తగులుతుంది వాడు నాశనం అయిపోతాడు అనే అవతాతలు శాపనార్థాలు పెడుతున్నారన్నారు. అక్క చెల్లెమ్మను పలకరించగా వాళ్లందరూ కూడా చాలా ఆనందంగా ఉన్నాము మేమంతా ఎస్సీలము మాకు ఏదన్న ఇబ్బంది జరిగితే ఎవరి దగ్గరైన అప్పు చేసి 5000 రూపాయలు కానీ 10000 రూపాయలు కానీ తీసుకుంటే అప్పు ఇచ్చినవాళ్లు మా ఇంటి కాడికి వచ్చి మమ్మల్ని ఇబ్బందులు పెట్టి అసభ్యంగా మాట్లాడేవాళ్ళు కానీ ఈరోజు జగనన్న మాకు ఐదేళ్లలో లక్షల రూపాయలు మా అకౌంట్లో వేశాడు అమ్మఒడి అయితే నేమి ఆసరా అయితేనేమి చేయూతనైతేనేమి రైతు భరోసా అయితేనేమి డప్పు దారులకు పింఛన్ అయితే నేమి ఫీజు రీయింబర్స్‌మెంట్ అయితేనేమి వసతిదీవెన అయితేనేమి ఇలా ఏదోఒక రూపంలో మాకు సాయం చేసినాడు జగనన్న మమల్ని ఆదుకున్నాడు కరోనా సమయంలో ఇంటి నుంచి బయటికి వచ్చే పరిస్థితులు లేనప్పుడు చాలా భయపడ్డాము మమ్మల్ని ఎవరు ఆదు కుంటారని అప్పుడు జగనన్న నేనున్నాను మీరెవరు భయపడవద్దు అని చెప్పి మాకు ఉచితంగా బియ్యాము ఇచ్చి నెల నెల రూ.1000 డబ్బులు ఇచ్చి మీరె వరు భయ పడాల్సిన అవసరం లేదని మమ్మల్ని ఆదుకున్నాడో జగనన్న మేము జగనన్న పెట్టిన అన్నం తిన్నాము తింటున్నాము కనుక ఆయన ఈరోజు ఆయన రుణం తీర్చుకునే రోజు వచ్చినాది మళ్ళీ జగనన్న మాకు కావాలి మేమంతా కూడా జగనన్నను గెలిపించుకొని మళ్లీ జగనన్న సంక్షేమ ఫలాలు అన్ని మిమ్మల్ని అందుకుంటాము మాకు ఈ అబద్ధాల చక్రవర్తి చంద్రబాబు నాయుడు మాకు అవసరం లేదు అని ముక్తకంఠంతో పేద ప్రజలందరూ జగనన్న కావాలని కోరుకుంటు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సురేష్ కుమార్ రెడ్డి, సుర్య, పాల్గొన్నారు.

నూతనఆర్యవైశ్యు సభ్యులనుఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే.పి. రవిరెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక శ్రీ వాసవి మాత అమ్మవారి శాలఆలయంలో నూతనఆర్యవైశ్య సభ్యులను కలిసిఘనంగా సన్మానించిన కమలాపురం ఎమ్మెల్యే.పి. రవిరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ కమలాపురం వారు జిల్లా స్థాయిలో పదవులు పొందడం సంతోషంగా ఉందన్నారు. నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య సభ్యులందరూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేయాలి. తెలిపారు. ఆర్యవైశ్యుల జిల్లా నూతన కమిటీలో ఎన్నికైన మహిళా అధ్యక్షురాలుగా మాలెపాటి లక్ష్మీదేవి, చుండూరు వనశ్రీ, కామిశెట్టి వెంకటరమణ, బచ్చు సుబ్రహ్మణ్యం. మాలెపాటి మల్లికార్జున, భోజనపాటి సుధాకర్, రెడ్డి సురేష్, అంబటి సురేష్ బాబు, గాజులపల్లి చంద్రశేఖర్, చాటకొండు గోపాలకృష్ణ అంతకుముందే ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఆర్యవైశ్యులు. తదితరులు పాల్గొన్నారు.

షర్మిల వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైకాపా ప్రభుత్వం రక్తంతో మునిగిపోయింది, వివేకాహత్య చేసిన నిందితునికి ఎంపీ టికెట్, జగన్‌ను ఇంటికి పంపాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి షర్మిల చేసిన వ్యాఖ్యలను వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచ మల్లు ప్రసాద్ రెడ్డి ఖండించారు. వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసిం హారెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు మాట్లాడుతూ చిన్నాన్న కోరిక మేరకు వైఎస్సార్ బిడ్డగా నన్ను గెలిపిం చండి అని షర్మిల పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. వైఎస్సార్ వ్యక్తిత్వాన్ని హీనపరిచే విధంగా వ్యవహరించడం సరికాదు అన్నారు. వైఎస్సార్‌ను బాధపెట్టిన కాంగ్రెస్‌తో జతకట్టి ఎంపీ టికెట్ తీసుకున్నంత మాత్రాన తన అన్న జగన్‌ను విమర్శించడం, నిందితుడు అవినాష్‌కు ఎంపీ టికెట్ ఇవ్వడం అంటూ విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. నిందితుడిగా కోర్టు లేదా ప్రజాకోర్టులో తేలుతుందన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి వివేకా హత్య కేసులో ముద్దాయిగా విచారణ చేస్తున్నారని, వైసీపీ కడప ఎంపీగా పోటీ చేస్తున్న అవినాష్ రెడ్డి ప్రజాతీర్పులో ఓటమి చెందితే తాను రాజకీయాల నుండి విస్మరిస్తానని అన్నారు. అలా కాకుండా ప్రజలే ఎంపీగా గెలిపిస్తే అవినాష్ రెడ్డిని నిర్దోషిత్వం బయట పడుందని, షర్మిలమ్మ నిజంగా వైఎస్సార్ బిడ్డ అయితే అన్న జగన్‌కు అండగా ఉండాలని అలా కాకుండా వైసీపీ పార్టీ వ్యతిరేకంగా పోటీ చేస్తున్న షర్మిలను జిల్లా ప్రజలు విశ్వసించరు అన్నారు. వైసీపీ పార్టీ రక్తంతో తడిసిన పార్టీ కాదని పేదవాడి చెమటతో తడిసిందని ఈ విశయాన్ని షర్మిలమ్మ గుర్తించుకోవాలన్నారు. అవినాష్ రెడ్డి నిందితుడని కోర్టులో రుజువు అయితే తాను నైతికంగా రాజకీయాల నుండి తప్పుకుంటానని అన్నారు.

బార్ కౌన్సిలర్ కార్యదర్శిగా రాజేశ్వర్ రెడ్డి సహాయ కార్యదర్శి ఉదయ్ కిరణ్ ఎంపిక

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక కమలాపురం కోర్ట్ ఆవరణంలోని న్యాయవాదుల సంఘం కార్యాలయంలో బార్ కౌన్సిలర్ నూతన ఎన్నిక కార్య క్రమం నిర్వహించారు. బార్ కౌన్సిలర్ కార్యదర్శిగా రాజేశ్వర్ రెడ్డి న్యాయవాది సహాయ కార్యదర్శిగా న్యాయవాది ఉదయ్ కిరణ్ ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి చేస్తామని వారికి తెలిపారు.

పింఛన్ల పరవేక్షణ ఆకస్మిక తనిఖీ చేసిన మండల అభివృద్ధి అధికారి

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం, బొగ్గుడివారిపల్లి, పెద్దపల్లి, మాధవరంగ్రామ సచివాలయాలు ఆక స్మిక తనిఖీ చేసి వృద్ధులకు, వికలాం గులకు అందించే పింఛన్ పై పర్య వేక్షణ చేశారు. ఈ సందర్భంగా మం డల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పింఛన్ పంపిణీ కార్యక్రమం ఏప్రిల్ 3 తేదీ నుండి6 తేదీ వరకు పంపిణీ కార్యక్రమం జరు గుతుందని వృద్ధులు వికలాంగులు నడవలేని వారికి వారి ఇంటి దగ్గరే గ్రామ సచివాలయ సిబ్బంది వచ్చి అందజేస్తారని ఎవరు కూడా అలాంటి వ్యక్తులు రావద్దని మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు తెలియజేశారు.

అన్నమయ్య జిల్లాలో టీడీపీ విజయఢంకా మోగించాలి

ఎన్నికలపై చమర్తికి లోకేష్ దిశా నిర్దేశం

విశాలాంధ్ర-రాజంపేట: రాష్ట్ర రాజకీయాలనే శాసించే అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాలలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ ఢంకా మోగించాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుకు దిశా నిర్దే శం చేసినట్లు బుధవారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు.లోకేష్ బాబు పిలుపుమేరకు బుధవారం జగన్ మోహన్ రాజు ఉండవల్లి లోని నారా లోకేష్ నివాసం నందు లోకేష్ బాబుని కలిశారు. రాజం పేట పార్లమెంటు మరియు అసెంబ్లీ స్థానాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు, రాజంపేట అసెంబ్లీ స్థానంతో పాటు పార్లమెంటు పరిధిలోని అన్ని స్థానాలలోను గెలుపు కోసం ప్రత్యేక దృష్టి సాధించాలని ఆదేశించినట్లు జగన్ రాజు తెలియజేశారు.

అనారోగ్యంతో మంచానికి పరిమితమైన వారికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని సోమిరెడ్డిపల్లె ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో మంచానికే పరిమితమైన చిట్వేలి పుల్లమ్మ, కరివేల మరియన్న, ప్రభునగర్ గ్రామానికి చెందిన సోమిరెడ్డిపల్లె చిన్న ఓబులేసుకు ఐదు వేల రూపాయలు చొప్పున ఆర్థికసహాయాన్ని సోమిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లటూరు శివారెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబాల సాయంతో పాటు వారు ఆరోగ్యంగా ఉండాలని భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూజ శివయాదవ్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీలంతా టీడీపీ వెంటే

విశాలాంధ్ర-చెన్నూరు : బీసీలంతా టిడిపి వెంటే అని మండల అధ్యక్షుడు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఫోర్ ఇంచార్జి తాడిగుట్ల వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. కమలాపురం ఇంచార్జ్ పుత్తా నర్సింహా రెడ్డి ఆదేశాల మేరకు చెన్నూరు మండలం క్లస్టర్ ఇంచార్జ్ తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి (బు జ్జన్న) ఆధ్వర్యంలో జయహో బిసి మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బుజ్జన్న మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది తెలుగు దేశం ప్రభుత్వం అని బీసీలకు 100% న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే బీసీలకు 50 సంవత్సరాలకే 4000 పింఛను మరియు చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్తు మరియు బీసీలకు బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇవన్నీ కావాలంటే బీసీ లందరూ ఏకతాటిపై నిలబడి తెలుగుదేశం పార్టీని అఖండమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ కడప పార్లమెంటరీ అధికార ప్రతి నిధి వేల్పుల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విధులు నిధులు లేనటువంటి ఘనత ఈ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. చేనేత సామాజిక వర్గం నందం సుబ్బయ్యను చం పితే ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, బీసీ సెల్ చెన్నూరు మండల అధ్యక్షులు ఆటో బాబు, మన్సూర్ అక్బర్ బాషా, కిట్టయ్య యాదవ్, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

గండిలో నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

అంజన్నకు 'తుంగా' దంపతుల ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక 5వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగా వెంకటరామిరెడ్డి గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిత్య అన్న దాన కార్యక్రమానికి రూ.ఒక లక్ష 116లు విరాళంగా అందించారు. బుధవారం వెంకటరామిరెడ్డి తన సతీమణి అమృతలక్ష్మీతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజాస్వామి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేయడంతో పాటు శేష వస్త్రాలతో వేద ఆశీర్వచనం గావించారు. ఈ సందర్భంగా తుంగా దంపతులు అన్నదాన కార్యక్రమానికి తమవంతు విరాళం అందజేశారు. అనంతరం తుంగా తాజాగా రూ.1.70కోట్లతో కొనుగోలు చేసిన బెంజి కారుకు ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమీషనర్ అలవపాటు ముకుందారెడ్డితో పాటు చైర్మన్ కావలి కృష్ణతేజ కూడా పాల్గొన్నారు. తుంగా వెంట 6వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి, విష్ణు తదితరులు ఉన్నారు.

11న వైఎస్ షర్మిల ఎర్రగుంట్లకు రాక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పీసీసీ అధ్యక్షురాలు, కడప పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వైఎస్ షర్మిల ఈ నెల 11న మండల కేంద్రమైన ఎర్రగుంట్లకు రానున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బస్సుయాత్ర ద్వారా ఆమె ఇక్కడ రోడ్ షో నిర్వహించ నున్నారు. ఆ రోజు నాలుగురోడ్ల కూడలిలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఆమెతో పాటు ఆ పార్టీ సీనియర్ నాయకులు పలువురు కార్యక్రమానికి హాజరుకానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

ప్రతిపక్షాలపైన నిందలు వేస్తున్న వైస్సార్సీపీ నేతలు

విశాలాంధ్ర - కమలాపురం : ఖజానాలోని సొమ్మును వైస్సార్సీపీ కాంట్రాక్టర్లకు పంచేసి, పెన్షన్ దారులకు పెన్షన్ ఇవ్వకుండా ప్రతిపక్షాల పైన నిందలు వేస్తున్న వైస్సార్సీపీ నాయకులు అని తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు చాపాడు ప్రభాకర్ రెడ్డి తెలుగు యువత అధ్యక్షులు ఎల్లారెడ్డి అన్నారు. స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఖజానాలో నిధులను వైస్సార్సీపీకి చెందిన కొంత మంది ముఖ్యమైన కాంట్రాక్టర్లకు రూ. 13,000 కోట్లు పంచేసి, పెన్షన్ దారులకు ఇవ్వడానికి నగదు లేకపోవడముతో, ప్రతిపక్షాలు అయిన తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమి కోర్టుకు వెళ్లి వాలంటీర్లను పెన్షన్ ఇవ్వకుండా అడ్డు పడ్డారని, ప్రచారం చేయడం సరికాదన్నారు.పెన్షన్ ఇవ్వలేకపోతున్నామని విషప్రచారం చెయ్యడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, విజయసాయి రెడ్డి, ధర్మాన ప్రసాద్ రావు లాంటి వాళ్లు బహిరంగ సభలలో వాలంటీర్లు ఎవరో కాదు 90% శాతం మన పార్టీ కి చెందిన వాళ్లేనని చెప్పడం వల్లనే ఎలక్షన్ కమిషన్ వాళ్ళు వాలంటీర్లను పెన్షన్ ఇవ్వకుండా సిఫార్సులు ఇచ్చారన్నారు. పెన్షన్ దారులపైనా నిజంగా ప్రేమ వుంటే సచివాలయ సిబ్బంది చేత 1 వ తేదీన ఇప్పించి ఉండవచ్చు అని, వారు ప్రశ్నించారు. ఇప్పటికి కూడా బ్యాంకు అకౌంటులలో ప్రభుత్వం నిధులు డిపాజిట్ చెయ్యకుండా డ్రామాలు ఆడుతున్నారని ఇప్పటికి అయినా ప్రభుత్వం పెన్షన్ దారులకు పెన్షన్ డబ్బులు ఇంటింటికి వెళ్లి చెల్లించాలని, అన్నారు. ఒక్కవేల పెన్షన్ దారులకు సచివాలయం వద్ద పెన్షన్ ఇస్తూ ఎవరైనా మరణిస్తే దాని ప్రభుత్వ హత్యగానే చూడాల్సి ఉంటుంది అని అన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులకు తొందరగా పెన్షన్ నగదును ఇంటిఇంటికి వెళ్లి పంపిణి చెయ్యాలని సూచించారు. ఈ విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి వాసుదేవ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, సుబ్బారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి పాల్గొన్నారు..

అభివృద్ధిని చూసి ఓటు వేయండి-ఎమ్మెల్యే, ఎంపీపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని ఎమ్మె ల్యే రాచమల్లు, ఎంపీపీ శేఖర్‌యాదవ్‌లు పేర్కొన్నారు. బుధవారం సోముల వారిపల్లె పల్లె పంచాయతీలోని ఇంటిటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమం సమపాల్లలో అందించామని అభివృద్ధి జరిగి ఉంటేనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముసుగు తొలగినా..అదే నాటకం

ప్రత్యక్ష ప్రచారం కోసం రాజీనామాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రజలను ప్రలోభాలకు గురిచేసేం దుకు పరోక్షంగా వాలంటీర్లను వినియోగించిన వైకాపా..ఇక నుంచి ప్రత్యక్షంగా ప్రచారాస్త్రాలుగా మార్చుకొనేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. మూకుమ్మడి రాజీనామాలు చేయించి ఎన్నికల ప్రచారకులుగా వారిని మార్చేస్తోంది. ఆ క్రమంలో ఇష్టం లేని వారిని సైతం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బలవంతంగా రాజీనామా చేయించేలా పావులు కదుపుతోంది. పైకి మాత్రం ఈ నెల పించన్ల పంపిణీకి ఎన్నికల సంఘం తమను అనుమతిం చలేదని చెబుతుండడంతో పాటు వ్యక్తిగత కారణాలను చూపు తున్నారు. సహేతుక కారణం లేకుండా నాటకీయంగా చేపట్టిన మూకుమ్మడి రాజీనామాల ప్రక్రియపై వాలంటీర్లలోనే భిన్నాబి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పైకి స్వచ్ఛందంగా తామే నిర్ణయం తీసుకున్నామని చెబుతున్నా రాజీనామాలు చేసేటప్పుడు వారికి మద్దతుగా పలువురు శ్రేణులు వారితో పాటు ఎందుకు రావాల్సి వచ్చిందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. బృందా లుగా వచ్చి రాజీనామాలు సమర్పించినా బయటకు వచ్చాక వారు స్పందించే తీరులో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడం తెరవెనుక ఏం జరిగిందనే విషయం చర్చకు దారితీస్తోంది.

ఎర్రగుంట్లలో వాలంటీర్లు రాజీనామా

ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలోని 2వ సచివాలయం ప్రాంతంలో పనిచేస్తున్న కొమ్ము రఘురాముడు, దుగ్గాని, సురేష్‌బాబు, రామ కృష్ణ, మనోహర్, శివనాగ, ప్రసాద్‌రెడ్డి, జైపాల్, వజ్రా రాజ కుమారి, లక్ష్మీ, శివమ్మ, పర్వీన్, వనజలత తదితర వాలంటీర్లు బుధవారం రాజీనామాలు చేసి సదరు పత్రాలను మున్సిపల్ కమీషనర్ రామకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ గంగిరెడ్డి కూడా పాల్గొన్నారు.

బీసీ అంటేనే తెలుగుదేశం పార్టీ

విశాలాంధ్ర -కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జయహో బీసీ సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి నగర అధ్యక్షులు దివాకర్ రెడ్డి బిసి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు జయహో బిసి సభ ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీ అంటే తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ అంటే బీసీల పార్టీ అని, బీసీలకు రిజర్వేషన్లు కానీ, సంక్షేమ పథకాలు కానీ, రాజకీయాలలో రిజర్వేషన్లు కానీ, సబ్సిడీ లోన్లు , విదేశీ ఉన్నత విద్యకు సబ్సిడీ అమ్మాయి పెళ్లిళ్లకు పెళ్లి కనుక అందించడం జరిగిందన్నారు. కుల వృత్తులకు సబ్సిడీ బ్యాంక్ ద్వారా రుణాలు ఉచితంగా పని ముట్ల పంపిణి, బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ బ్యాంకు రుణాలు అందించిం దన్నారు. అన్ని విధాలుగా ఆదుకున్నది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే అని, రాబోయే ఎన్నికలలో బీసీలందరు తెలుగుదేశం పార్టీ ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు అన్నారు.నియోజకవర్గ కేంద్ర పరిధిలోని వీయన్ పల్లి గ్రామంలో జయహో బీసీ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా చైతన్య రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం బీసీ సంక్షేమ పథకాలపై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమములో కమలాపురం క్లస్టర్ ఇంచార్జి సుధాకర్ రెడ్డి, బీసీ నాయకుడు కొప్పోలి శంకర్ యాదవ్, జిల్లా బీసీ నాయకుడు రమణయ్య, నియోజకవర్గ బీసీ నాయకుడు బిర్రు రవి శంకర్ యాదవ్, శేషాద్రి, గోపాల్ యాదవ్, కుళ్లా యప్ప, ఆవుల నాగేంద్ర యాదవ్ బీసీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మసీదులో వైసీపీ మండల యూత్ కన్వీనరు అలవలపాటి మనోహర్‌రెడ్డి బుధవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో లింగాల మండల ఇన్‌చార్జి డాక్టర్ వైఎస్ అభిషేక్‌రెడ్డి పాల్గొన్నారు. అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ముస్లింల అభ్యున్నతికి పెద్దపీఠ వేశారన్నారు. ముస్లిం సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అనంతరం మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ రంజాన్ ముస్లింకు పవిత్రమైనమాసమన్నారు. ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం తాను అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ముస్లింలకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన కోరారు.

నాట్య రవళి అవార్డు సాధించిన తెజోమయి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : హైదరాబాద్ లోని శ్రీ వాగ్దేవి వాయిద్య సంగీత కళానృత్య సంస్కృతి సంస్థ వారు 31 మార్చి 2024 న ఆదివారం శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వరస్వామి ఆలయం నందు నిర్వహించిన నృత్య ప్రదర్శన లో సిల్వర్ బెల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని కొండగారి తెజోమయి అత్యుత్తమ నృత్య ప్రదర్శనను ప్రదర్శించి నాట్యరవళి అవార్డు సాధించింది. సంస్థ వారు తెజోమయి కి అవార్డు, మరియు సర్టిఫికెట్ ను బహుకరించారు. నాట్యరవళి అవార్డు సాధించిన శుభ సంద ర్భంగా బుధవారం కరస్పాండెంట్ ఎం.వి.కుమార్, ప్రిన్సిపాల్ ఎల్.రాహుల్ తదితరులు అబినందించి సత్కరించారు.

వైసీపీ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్ధవటం మండలం ఎస్‌కే ఆర్ నగర్ గ్రామంలో బుధవారం రాష్ట్ర గృహ నిర్మాణాల శాఖ డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, రాజంపేట నియోజకవర్గం వైయస్సార్ సిపి అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తనయుడు ఆకే పాటి భరత్ రెడ్డి, స్థానిక వైయస్సార్సిపి నాయకులతో కలిసి ఇంటింటా తిరుగుతూ కరపత్రాలను అందిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థిని, ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సిపి రైతు విభాగం జిల్లా కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బా రెడ్డి, ఎంపీటీసీ దేరింగుల శివయ్య, మండల యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాసులు రెడ్డి, పార్టీ నాయకులు అరవ నారాయణరెడ్డి, డి.రమణారెడ్డి, వెంకట్, కృష్ణారెడ్డి, జానపాటి సుబ్బరాయుడు, గుండ్ల సుబ్బరాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షన్ కోసం వృద్ధ మహిళలు ఎదురుచూపు

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం గ్రామ సచివాలయం దగ్గర వృద్ధులు పెన్షన్ కోసం ఎదురుచూస్తూ ఉన్నారు3 తేదీ అయినా కూడా పెన్షన్ మంజూరు కాలేదని అనారో గ్యాల కారణాలతో ఇబ్బంది పడుతూ ఉన్నా మని మందు బిళ్ళలు కొనుక్కోవాలి అంటే మాకు ఇదొక్కటే ఆధారం అని వృద్ధులు తెలియజేశారు. గ్రామ సచివాలయ సెకండరీ ప్రసాద్ రెడ్డి ని వృద్ధుల పింఛన్ పై వివరణ కోరగా రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిధులు మంజూరు చేయలేదని బుధవారం సాయంత్రం నుండి పంపిణీ కార్యక్రమాలు ఉంటాయని ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు తెచ్చుకోవాలని ఎన్నికల కోడ్ నిబంధన ప్రకారం ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు కంపల్సరిగా తీసుకొని రావాలని ఆయన తెలియజేశారు.

మిథున్ రెడ్డి కమిషన్ల కోసం పని చేస్తాడు:కిరణ్ కుమార్ రెడ్డి

జిల్లాల విభజనలో మదనపల్లికి తీవ్ర అన్యాయం జరిగింది -సి ఏ ఏ ఎన్ ఆర్ సి వలన ముస్లిం మైనార్టీలకు నష్టం జరగదు

విశాలాంధ్ర-మదనపల్లి: దేశంలోని ముస్లిం మైనార్టీలకు సిఏఏ ఎన్ ఆర్ సి వల్ల అన్యాయం జరగదని మాజీ ముఖ్యమంత్రి రాజంపేట పార్లమెంట్ ఉమ్మడి బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మదనపల్లెలో టిడిపి బిజెపి జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సిఏఏఎన్ఆర్సి వలన భారతదేశంలో నివసించే ముస్లిం మైనార్టీలకు ఎలాంటి నష్టం జరగదన్నారు. ఇవి బంగ్లాదేశ్ పాకిస్తాన్ లాంటి ఇతర దేశాల నుండి మన దేశానికి వచ్చే ముస్లిం మైనార్టీల కోసం తీసుకువచ్చిన చట్టం అని అన్నారు. బాబ్రీ మసీద్ విషయంలో ముస్లిం మైనార్టీలకు ఎలాంటి అన్ జరగలేదన్నారు రామ మందిరానికి రెండున్నర ఎకరాల స్థలం కేటాయిస్తే 5 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది అన్నారు. ఈ స్థలాల్లో రామ మందిరంతో పాటు సుందరమైన పాపిని వయస్సులు కూడా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహణ జరుగుతుందన్నారు. బిజెపి పార్టీ ముస్లిం మైనార్టీలకు వ్యతిరేక కాదని అలా అయితే నాలాంటి వ్యక్తి ఎందుకు బిజెపిలో ఉంటారని అన్నారు. టిడిపి అభ్యర్థి షాజహాన్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసమే బిజెపి ప్రభుత్వంతో పొత్తు పెట్టుకోవాల్సి వచ్చిందని అన్నారు కేంద్రంలో ఎన్డీఏ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. మదనపల్లి జిల్లా కాకపోవడానికి మిథున్ రెడ్డి కారణమని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మదనపల్లి జిల్లాను మూడు నెలల ప్రకటిస్తామని హామీ ఇచ్చారు .గతంలో కిరణకుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా నేను ఎమ్మెల్యేగా ఈప్రాంత ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించడం జరిగింది అన్నారు. అతని నివాకాలవ నీరు మదనపల్లికి సమ్మర్ స్టోరేజ్ ట్రైంకి నింపకపోవడం వల్ల మదనపల్లి తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. అందుకోసం తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించడం కోసం ఉమ్మడి పార్టీల అభ్యర్థులు పనిచేయాలన్నారు అప్పుడే కిరణ్ కుమార్ రెడ్డిని ఎంపీగా గెలిపించినప్పుడు కేంద్ర మంత్రిగా కూడా మనకు ఉండి నిధులు ఎక్కువ తీసుకువచ్చి అభివృద్ధి చేస్తారన్నారు సిద్ధ మహాసభకు సుదీర్ఘ ప్రాంతాల నుండి ప్రజలను బస్సుల ద్వారా తరలించే పరిస్థితి ఏర్పడింది. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదనుండి దిపోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. తంబళ్లపల్లి టిడిపి అభ్యర్థి జై చంద్ర రెడ్డి పీలేరు టిడిపి అభ్యర్థి కిషోర్ కుమార్ రెడ్డి జనసేన రాయలసీమ కన్వీనర్ రామదాస్ చౌదరి తెలుగు యువత రాష్ట్ర శ్రీరాం చిన్నబాబు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ దారం అనిత టిడిపి నాయకులు పటాన్ ఖాదర్ ఖాన్ రాటకొండ బాబు రెడ్డి తెలివిత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు బిజెపి నేత చల్లపల్లి నరసింహారెడ్డి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ ఆకలి కృష్ణమూర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎమ్మార్పీఎస్ నాయకులు నరేంద్రబాబు ఎస్ఏ మస్తాన్ ఎస్ఎం రఫీ మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఇతని పాల్గొన్నారు అన్నారు టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ విద్యాసాగర్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ నాదెండ్ల వెంకట శివ టిడిపి వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

ఏక్షిత్ భారత్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో అభివృద్ధి

విశాలాంధ్ర-గుర్రంకొండ: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధి చెందాలని సంకల్పంతో అనేక పథకాలను ప్రవేశపెట్టారని. శనివారం నడిమి కండ్రిక గ్రామములో ఏర్పాటు చేసిన ఏక్షిత్ భారత్ గ్రామ సభలో ఆర్పీకే చైర్మన్ జయ చంద్రారెడ్డి మండల ప్రత్యేక అహోనితులు అప్పుల పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న వివిధ పథకాలలను. సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా రైతులకు మహిళలకు అనేక రకాల పథకాలను అమలుపరుస్తున్నాయని. ఈ పథకాలపై ఈ పథకాలపై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం సంతోషదాయకమన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి నందని గ్రామ సచివాల సిబ్బంది గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

మీట్స్ లో జాతీయస్థాయి టెక్నికల్ సింపోసియం

విశాలాంధ్ర -మదనపల్లె: ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగము వారు జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోసియం ను ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిట్స్ కళాశాల పూర్వ విద్యార్థి రాఘవేంద్ర, అసిస్టెంట్ మేనేజర్ – టెక్నాలజీ, క్లారివాటే అనలిటిక్స్ కో ఫౌండర్, బెంగళూరు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కోడింగ్ పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రోగ్రామింగ్ భాషలో ముఖ్యమైన కోడింగ్ పై పట్టు ఉంటె ఎలాంటి ప్రాబ్లెమ్ అయినా మనం సులువుగా పరిష్కరించవచ్చని అన్నారు. ప్రోగ్రామింగ్ భాషలు మనకు ఎన్ని ఉన్న ఒక ప్రాబ్లెమ్ యొక్క లాజిక్ చాలా ముఖ్యమని అన్నారు. కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు కోడింగ్ నేర్చుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయని, ప్రోగ్రామింగ్ పై దృష్టి సాధించాలని ఆయన అన్నారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కల్పనా, డీన్ కంప్యూటర్ సైన్స్ గౌతమ్ చక్రబర్తి తదితరులు పాల్గొన్నారు

స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జేసి

విశాలాంధ్ర-పీలేరు:- సాధారణ ఎన్నికల నేపథ్యంలో పీలేరు పట్టణం లోని మదనపల్లె రోడ్డు మార్గంలో ఉన్న సంజయ్ గాంధీ డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూములను అన్నమయ్య జిల్లా జేసీ ఫర్హాన్ అహ్మద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలోని గల స్ట్రాంగ్ రూములలో అన్ని సదుపాయాలతో పాటు పరిసర ప్రాంతాలలో గది యొక్క ప్రాధాన్యతను ఆయన క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. అనంతరం అక్కడ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి స్థానిక తహసిల్దార్ మహబూబ్ బాషా లకు పలు సూచనలను జెసి తెలిపారు.

ఎంజీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో

ఘనంగా జెనిత్ 2కే 24

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరులోని ఎంజీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జెనిత్ 2 కె 24 నేషనల్ స్టూడెంట్స్ టెక్నికల్ సిపోసియం నిర్వహించడం జరిగిందని కళాశాల చైర్మన్ ఎంపీ అవినాష్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్ సుధాకర్ రెడ్డిలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 128 మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారని పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్ మరియు టెక్నికల్ క్విజ్ పోటీలు నిర్వహించి అందులో ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు మెమోంటోస్ మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమానికి హీరోయిన్స్ స్పందన కమెడియన్ రవికిషోర్ జబర్దస్త్ యాక్టర్స్ ముక్కు అవినాష్ కార్యక్రమానికి హాజరై ఉత్తేజ పరచారని అన్నారు. కళాశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నరేష్ రామ్ కుమార్ రెడ్డి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర- పీలేరు:- వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గుణ్ణం శ్రీనాథరెడ్డి ప్రధాన అనుచరుడు ఏఎంసీ డైరెక్టర్ కోటపలె కు చెందిన ఏఎంసీ డైరెక్టర్ నరేష్ రామ్ కుమార్ రెడ్డి పీలేరు టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సమక్షంలో టీడీపీ లో చేరారు. ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాటలాడుతు అవ్వ తాతలకు ఇచ్చే పింఛన్ లకు వైసీపీ డ్రామాలాడి సానుభూతి ఓట్లు లగాలని చూసిందని,చంద్రబాబు నాయుడు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారులకు తక్షణమే ఫిర్యాదు చేసి,ప్రత్యేకంగా లేఖ రాసి సచివాలయల వద్ద పించేన్లు ఇచ్చే ఏర్పాట్లు చేశారని, వికలాంగులకు, వయస్సు పై బడిన వృద్దులకు ఇంటి వద్దే పింఛన్లు ఇచ్చే ఏర్పాట్లు చేశారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు సంక్షేమ%శీ% ఒక్క టీడీపీతోనే సాధ్యమని భావించి వైసీపీ చేస్తున్న అరాచకాలను భరించలేక టీడీపీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నరేష్ రామ్ కుమార్ రెడ్డి టీడీపీలో చేరడం సంతోషదాయమని అన్నారు. ఇంకా టీడీపీ లో చేరాలనుకున్నవారు స్వయంగా తమను సంప్రదించి చేరవచ్చునని నల్లారి కిషోర్ అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటపల్లి బాబు రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,పురం రామ్మూర్తి,పోలిశెట్టి సురేంద్ర,శ్రీనాథ్ రెడ్డి,అజంతా అమరనాథ్ రెడ్డి, కంచి సురేష్ రెడ్డి, లక్ష్మీకర్,షౌకత్ అలీ,ఇస్మాయిల్,అబ్దుల్,టీడీపీ కార్యకర్తలు, నల్లారి కిషోర్ అభిమానులు తతితరులు పాల్గొన్నారు.

టిడిపి నుంచి వైసీపీలోకి భారీ చేరిక

విశాలాంధ్ర-గుర్రంకొండ: పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో గుర్రంకొండ మండలం తగిగొండ గ్రామం మొర్రం పల్లికి చెందిన 20 కుటుంబాల వారు టిడిపి నుంచి వైఎస్సార్సీపీ పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు సీఎం కోరారు ఎల్లప్పుడూ వారి వెంట ఉంటాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు యోగేంద్ర ,మండల కన్వీనర్ ముక్తియార్, కండ్రిగ సర్పంచ్ రౌనక్ ,కో ఆప్షన్ మెంబర్ సలాం, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు శివానంద రెడ్డి ,ర్ బి కే చైర్మన్ జయ చంద్రారెడ్డి, మర్రిపాడు సర్పంచ్ విశ్వనాథ, మండల సింగిల్ విండో అధ్యక్షులు నక్క శేఖర్ , నాయకులు ప్రకాష్ రెడ్డి, సురేష్ ,నాగరాజు మరియు వైకాపా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హలో మాదిగ ఛలో గుంటూరు

ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దు రామకృష్ణ

విశాలాంధ్ర-పీలేరు: -మహా జననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఏప్రిల్ 8 దవ తేదీన గుంటూరు కేంద్రంగా నిర్వహించే ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి గ్రామస్థాయి రాష్ట్ర సమీక్ష సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దు రామకృష్ణ పిలుపునిచ్చారు.గుంటూరులో నిర్వహించే రాష్ట్ర మహాసభను జయప్రదం చేయడానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నియోజకవర్గాల పర్యటనలో భాగంగా పీలేరు నియోజకవర్గం ఎంఎస్పి ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ సాయి సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దు రామకృష్ణ ఎం ఆర్ పి ఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై రవీంద్ర మాదిగలు హాజరైనారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగళ్ల శ్రీనివాసులు, ఎం.ఎస్.పి పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గండికోట వెంకటేష్, ఎంఆర్పిఎస్ పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రయ్యపీలేరు నియోజకవర్గ యువసేన అధ్యక్షులు ముస్తూరి విశ్వనాథ, ఎంఆర్పిఎస్ పీలేరు మండల అధ్యక్షులు చరణ్ కుమార్, ఎం.ఎస్.పి నాయకులు రమణ, ఎంఆర్పిఎస్ కెవిపల్లి సీనియర్ నాయకులు శ్రీరాములు, నాగేశ్వరరావు, వీరాంజి, ఎమ్మెల్యే వెంకటరమణ,డక్క రెడ్డప్ప, నాగేంద్ర, వెంకటరమణ హుస్సేన్య,దయాకర, వెంకటరమణ, మల్లికార్జున, రెడ్డయ్య, భాస్కర,అన్నవరం, రాజశేఖర్, అజయ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

పెన్నసర్ చెవిలో పువ్వు

మదనపల్లి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సాజన్ భాషా విమర్శ

విశాలాంధ్ర- మదనపల్లి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్టులకు డబ్బులు అబ్బనంగా దోచిపెట్టి పెన్షనర్ చెవులో పువ్వు పెడుతున్నాడని మదనపల్లి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి షాజహాన్ బాషా విమర్శించారు. మంగళవారం ఆయన రాష్ట్రంలో వృద్ధులకు వికలాంగులకు వితంతులకు చెల్లించే పెన్షన్లు చెల్లించకుండా నాటకాలు ఆడుతున్నారని వీటిని వెంటనే చెల్లించాలని మదనపల్లి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్ ఎస్ఐ మస్తాన్ జనసేన నాయకులు రామాంజనేయులు నాగూర్ వలిటౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ శివన్న సంఘం హరి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

రుద్రభారతి పేటలో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

పొట్టిపాటి రాణా ప్రతాపరెడ్డి డిమాండ్

విశాలాంధ్ర – చెన్నూరు : మండల పరిధిలోని చిన్న మాచుపల్లి పంచాయతీలో ఉన్న రుద్రభారతి పేటలో జరిగే అక్రమాలపై చర్యలు తీసుకోవాలని సీనియర్ నాయకులు పొట్టి పాటి రాణా ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాటా ్డుతూ రుద్రభారతి పేటలో 530 ప్లాట్లు వేశారని పేర్కొన్నారు. కానీ ప్రజలకు ఇచ్చింది మాత్రం 150 మాత్రమేనని మిగిలినవి ఏమయ్యాయి అన్నారు. దొంగ "డీ" పారాలు పుట్టించి అక్కడ వ్యాపారాలు చేస్తూ లక్షల సంపాదిస్తున్నారని, అమాయకులను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్‌కు రాతపూర్వకంగా కంప్లైంట్ చేశానని 25 మందిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించినప్పటికీ, ఇచ్చినప్పటికీ ఇక్కడ చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఆ 25 మందిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పేదలకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

వికలాంగుల కాలనీ ఏర్పాటు చేసేదాకా పోరాడుతాం

వికలాంగుల గుడిసెలను కూల్చివేసిన శంకర్ రెడ్డిపై సిట్టింగ్ జడ్జితో విచారణ

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ డిమాండ్

విశాలాంధ్ర- బద్వేలు : బద్వేల్ పట్టణంలో ప్రత్యేక వికలాంగుల కాలనీ ఏర్పాటు చేసేంతవరకు పోరాడుతామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వీరశేఖర్ పేర్కొన్నాడు. బుధవారం ఏర్పాటుచేసిన వికలాంగుల ముఖ్య కార్యకర్తలు మరియు జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో 1100 మంది నిరుపేదలైన వికలాంగులు ఉన్నారని, వారి ఇంటి పట్టాల కోసం దశాబ్దాల కాలంగా రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ తిరిగిన అధికారులు చొరవ చూపి న్యాయం చేయకపోవడం శోచనీయమన్నారు. కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి వేసారి గతి లేని పరిస్థితిలో స్వచ్ఛందంగా వికలాంగుల అందరూ కలిసి పట్టణంలో గుడిసెలు వేసుకుంటే కడుపు మండిన అధికారులు జాలి దయ కరుణ లేకుండా వారు వేసుకున్న గుడిసెలను తొలగించి దాడి చేయడం దుర్మార్గమని ఆయన అన్నాడు. వికలాంగులు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని కాపురం ఉంటే ఓర్వలేని అధికార పార్టీ నాయకుడు నోబుల్ శంకర్ రెడ్డి వాటిని కూల్చివేయడం దారుణమని అతనికున్న ఎన్నీవో ప్లాట్లను అక్రమ ఆస్తులను విచారణ చేయాలని వారన్నారు సీపీఐ ఆధ్వర్యంలో వారికి ఇండ్ల పట్టాలు వచ్చేంతవరకు పోరాటం ఆగదని అవసరమైతే మరోసారి గుడిసెలు వేస్తామని ఆయన హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పి. బాలు జిల్లా సమితి సభ్యులు. వెంకటరమణ, ఏరియాకార్యవర్గ సభ్యులు ఇమ్మానుయేల్ రమణ విజయమ్మ నాగేష్ యువజన నాయకులు అనిల్. భరత్. నాగరాజ్ మహిళా సంఘం నాయకులు సలోమి కుమారి. 100 మంది వికలాంగులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీస్సులు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లెలో బుధవారం జరిగిన ఓ వివాహానికి పులివెందుల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బిటెక్ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అల్పాహార వితరణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరం జిల్లా పరిషత్ ఆవరణంలో కల ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహం లో లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య ఆధ్వర్యంలో బుధవారం అల్పాహార వితరణ నిర్వహించారు. నగరానికి చెందిన చమర్తి నారాయణ రాజు తమ తల్లి మంగమ్మ జ్ఞాపకార్థం ఆశ్రమంలోని అనాథ వృద్ధులందరికీ అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు యు. శ్రీనివాసుల రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు, క్లబ్ డైరెక్టర్ మన్నూరు వెంకట రమణా రెడ్డి, ఎన్. మల్లికార్జున, విజయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గండిక్షేత్రం లో నిర్వహించే శాశ్వత నిత్య అన్నదాన పథకానికి వైఎస్ఆర్ జిల్లా యర్రగుంట్ల పట్టణం మహేశ్వర నగర్‌కు చెందిన తుంగా వెంకటరామి రెడ్డి (రైల్వే కాంట్రాక్టర్) భార్య అమృత లక్ష్మిలు రూ.1,00,116లు విరాళం అందజేసినట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. వీరికి ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం చేసినట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ కావలి క్రిష్ణ తేజ పాల్గొన్నారు.

వైకాపా నుండి టిడిపిలోకి పుట్టా సమక్షంలో చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ 3 వ వార్డు ఎల్లంపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూలే హజరత్ రెడ్డి, నాయబ్ రసూల్ రెడ్డి, నిత్యానంద రెడ్డి, నారాయణరెడ్డి, కొట్లూరు మాబు సాబ్, గవిరెడ్డి రామసుబ్బారెడ్డి, వారి అనుచర వర్గం సుమారు 70 కుటుంబాలు మైదుకూరు నియోజవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు.దాసరి బాబు, జనసేన ఇన్చార్జి పందిటి మల్హోత్ర,దనపాల జగన్, బీయన్ శ్రీనివాసులు,బిపి సుధ,కటారి కృష్ణ,లక్ష్మీ నారాయణ,రామ చంద్ర నాయుడు,యల్లంపల్లి ప్రసాద్,పాల మాబు, కృష్ణమూర్తి,గుండంరాజు సుబ్బయ్య,భాస్కర్ రెడ్డి,పుట్టా ప్రభాకర్, పొలిమేర శంకర్ రెడ్డి,కొండారెడ్డి, నాయకులు, భారీగా పాల్గొన్నారు.

వైవీయూ ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్, లా అండ్ మేనేజ్‌మెంట్ డీన్‌గా సుబ్బరాయుడు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్, లా అండ్ మేనేజ్‌మెంట్ డీన్ ్గా ఎంబీఏ ఆచార్యులు వై సుబ్బరాయుడు ను నియమిస్తూ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ నియామక పత్రాన్ని తన చాంబర్లో అందజేశారు. ఇదివరకు డీన్ గా ఈ స్థానంలో పనిచేసిన ఆచార్య టి శ్రీనివాస్ పదవీకాలం పూర్తవడంతో ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. నూతన డీన్ గా నియమితులైన ఆచార్య సుబ్బరాయుడు మూడేళ్ల పాటు ఈ బాధ్యతల్లో కొనసాగుతారు. అకడమిక్, పరిశోధనలపరంగా ఆయా విభాగాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా వీసి ఆచార్య సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై. పి వెంకట సుబ్బయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఈశ్వర రెడ్డి పాల్గొన్నారు.

వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మల్లేల గ్రామం లో బుధవారం సుమారు 13 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవోకు అందజేశారు.ప్రతిపక్షాలు వాలంటీర్ల మీద అసత్య ప్రచారాలు చేస్తూ అవ్వ తాతల కిచ్చే పింఛన్ల పంపిణీలో కూడా వాలంటీర్ల పై అబండాలు వేయడాన్ని నిరసిస్తూ తాము రాజీనామా చేసినట్లు వాలంటీర్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

చిన్నకుడాలలో వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం చిన్నకుడాల గ్రామంలో బుధవారం వైసీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ మేరకు లింగాల మండల వైసీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అభిషేక్‌రెడ్డి వివరించారు. కాగా ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆదరణ లభించిందన్నారు. రాబోవు ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన అభిషేక్‌రెడ్డికి గ్రామ వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

40 కుటుంబాలకు నిత్యాసరాల సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని జెండామాన్ ప్రాంతంలో బుధవారం సుమారు 40కుటుంబాలకు నిత్యావసరాల సరుకులతో పాటు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకుని వైసీపీ నాయకుడు, మాజీ కౌన్సిలరు నూరుల్లా అందజేసిన వీటిని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వైసీపీ ముస్లిం నాయకుడు నూరుల్లాహ్ పేదలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా పేద కుటుంబాలో సంతోషం ఉండాలని నిత్యవసర సరుకులు చీరల పంపిణీ చేయడం గతంలో కౌన్సిలర్ గా వున్నప్పుడు తన సొంత ఖర్చులతో వార్డులో నీటి వసతి కోసం బోరు వేయించారని, కరోనా సమయంలో కూడా పేదల సేవాకార్య క్రమాల్లో తనవంతుగా సహాయం అందించడ గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నూర్ భాషా సంఘం చైర్మన్ రసూల్ మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ పలు కౌన్సిలర్లు వైసిపి నాయకులు కార్యకర్తలు హమీద్, ఖలీల్, నూరు డొనాల్డ్, పాల్గొన్నారు.

పాలీసెట్ 24 ఉచిత శిక్షణకు అనూహ్యస్పందన ప్రిన్సిపల్ పి.గురుమూర్తి రెడ్డి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మార్చి 28వ తేదీన ప్రారంభమైన పాలిసెట్ 24 ఉచిత శిక్షణకు అనూహ్య స్పందన లభిస్తుందని మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పి.గురుమూర్తి రెడ్డి స్థానిక మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిరోజు 10 మందితో ప్రారంభమైన ఉచిత కోచింగ్ క్లాసులు ఒక వారం తిరగకముందే 65 మంది కి పెరిగారని ఆనందం వ్యక్తం చేశారు. తమ కళాశాలకు చెందిన అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది యొక్క నాణ్యమైన బోధన వల్లే స్పందన బాగుంది అని అన్నారు. ముఖ్యంగా బాలురతో పాటు బాలికలు కూడా అధిక సంఖ్యలో ఉచిత శిక్షణ తరగతులకు హాజరవుతున్నారని అన్నారు. పాలీసెట్ 24 ఉచిత శిక్షణ పాలీసెట్ తో పాటు అనేక పోటీ పరీక్షలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో ఉచితంగా మెటీరియల్ కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. తాను గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం బోధిస్తున్నానని తెలిపారు. పై ఉచిత శిక్షణ ఏప్రిల్ 25వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.పై కార్యక్రమంలో అధ్యాపకులు థామస్ భౌతిక శాస్త్రం, శాలిని రసాయన శాస్త్రం, సుభాష్ చంద్ర గణిత శాస్త్రం, పవన్ కుమార్ గణితశాస్త్రం, శిక్షణ తీసుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

లోక్‌సభ టీడీపీ అభ్యర్థి భూఫేస్‌రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-వేంపల్లె: కడప లోక్‌సభ టీడీపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూఫేస్‌రెడ్డికి బుధవారం వేంపల్లెలో ఘన సన్మానం లభించింది. వేంపల్లెలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ ఇంటికి పిలుపించుకుని ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ రైతు అధ్యక్షుడు అన్నా రెడ్డి బాలస్వామి రెడ్డి, పార్లమెంట్ జిల్లా పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథ్ రెడ్డి, ఎల్ బి ఆర్ భాస్కర్ రెడ్డి, గోటూర్ నాగభూషణం, మైనార్టీ మండల ఉపాధ్యక్షుడు షేక్ ఇలియాస్, పివి రమణ, మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహబూబ్ షరీఫ్, గోటూరు సుబ్బరాయుడు, శివయ్య, బాబుజి, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-కొండాపురం:చౌటిపల్లి గ్రామానికి చెందిన సాయి ప్రతాప్ రెడ్డి తన చేపల దుకాణం వద్ద సురక్షిత మంచినీటి చలివేంద్రం ప్రారంభం చేశాడు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున రోడ్డు మార్గం గుండా ప్రయాణం చేసేవారు త్రాగునీరు కోసం ఇబ్బంది పడకూడదని మిత్రుల సహకారంతో చలివేంద్రం ఏర్పాటుచేయడం జరిగిందని పేర్కొన్నారు. మొదటిరోజున మజ్జిగ పంపిణి చేయడం జరిగింది. ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం గొప్ప విశయం అని పలువురు అభినందనలు తెలియజేశారు.

యదేచ్ఛగా మట్టి అక్రమ రవాణా

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేందంలోని రాచం వాండ్లపల్లె సమీపంలో రాయచోటి ప్రధాన రహదారి పక్కన బైరాన్ చెరువు నుండి బుధవారం మట్టి అక్రమ రవాణా ఏదేచ్ఛగా చేశారు.మట్టి అక్రమ రవాణా జరుగుతోందని స్థానికులు రెవెన్యూ,పోలీసు అధికారులకు సమాచారం అందజేశారు.అధికారులు వస్తున్నారని మట్టిని అక్రమంగా తరలించే వ్యక్తులు తెలుసుకొని అక్కడనుండి జెసిబి, ట్రాక్టర్లతో పరారైనట్లు సుండుపల్లి విఆర్ఓ రవిశంకర్ తెలిపారు. మట్టి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్ప వని తహసిల్దార్ జరీనా బేగం హెచ్చరించారు.ఎవరికి ఎటు వంటి అనుమతులు ఇవ్వలేదని అన్నారు.యదేచ్ఛగా మట్టిని కొంతమంది జెసిబి, ట్రాక్టర్ల నిర్వాహకులు అమ్ముకుంటుంటే చర్యలు తీసుకోవడంలో అధికారులు,విఫలమవుతున్నారని విమర్శలు లేకపోలేదు.

ముమ్మరంగా వాహనాలు తనిఖీలు

విశాలాంధ్ర - సుండుపల్లి : ఎన్నికల విధుల్లో భాగంగా స్పెషల్స్ స్క్వాడ్ అధికారులు మండల కేంద్రంలో ముమ్మ రంగా బుధవారం వాహనాలు తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రమైన సుండుపల్లెతోపాటు బస్టాండు మూడు రోడ్ల కూడలితో పాటు పలు ప్రాంతాలలో ఎన్నికల తనిఖీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. వాహనాలు ఆపి తనిఖీ చేయడంతో పాటు పెద్దపల్లి రోడ్డులో తనిఖీలు, బైరాగుట్ట సానిపాయ రోడ్డు ప్రాంతాలలో ముమ్మరంగా పర్యటించారు. ఈ తనిఖీలలో సుండుపల్లి పిఓపిఆర్డి సురేష్ బాబు, ఎస్ఐ కె.వి లక్ష్మయ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ నుండి టీడీపీలోకి 100కుటుంబాల చేరిక

విశాలాంధ్ర-బద్వేల్ : మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎర్రగొల్ల గోపాల్ స్వామి స్వయానా సోదరుడు గోపయ్య ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వైఎస్ఆర్ సీపి నుండి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని యువ నేత రితేష్ రెడ్డి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శేశి భూషణ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పార్థసారథి సాంబశివరెడ్డి సుబ్బ రాయుడు భూపాల్ రెడ్డి, మితికాయల రమణ గోపిదేశ్ కొండయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిపై రాజకీయ పార్టీలతో అవగాహన

విశాలాంధ్ర-అట్లూరు : జరగనున్న ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిపై వివిధ రాజకీయ పార్టీ నేతలతో అవగాహన సదస్సు నేడు ఉదయం 11:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హమానుల్లా పేర్కొన్నారు. సందర్భంగా ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని సిపిఎం , సిపిఐ, తెలుగుదేశం, కాంగ్రెస్, వైసీపి, బిజెపి నాయకులందరూ నేడు అట్లూరు ఎంపీడీవో సభా భవనంలో నిర్వహిస్తున్న ఎన్నికల నియమావళి అవగాహన సదస్సులో పాల్గొనాలన్నారు.

నూతన సాంకేతి విజ్ఞానంతో కూడిన విద్యనభ్యసించాలి

విశాలాంధ్ర -రాజంపేట: బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సీజీఆర్ (చైతన్య జ్ఞాన రత్న)టాలెంట్ మీట్ - 2024 ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల, యోగివేమన యూనివర్సిటీ డాక్టర్ బి జయ రామిరెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కాలాన్ని వృథా చేయకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను అభ్యసిస్తూ ముందుకు సాగితే సాధించలేనిది ఏదీ లేదని తెలిపారు. 90శాతం మంది విద్యార్థులు కాలాన్ని వృథా చేస్తూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రతి విద్యార్థి ఆధునిక సాంకేతికతో ఆవిష్కరణలు చేస్తూ నవశకానికి నాంది పలకవచ్చన్నారు. అనంతరం కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఆన్ లైన్ లో రెండులక్షలకుపైగా పుస్త కాలు ఉన్నాయని, ఆఫ్ లైన్ లో యాభై వేలు పుస్తకాలు దొరుకుతున్నాయని, వీటిని సమగ్రంగా ఉపయోగించుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహిం చవచ్చన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రోజురోజుకు కొత్తకొత్త ఆలోచనలతో విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఇటు జన్మనిచ్చిన తల్లిదం డ్రులకు, చదువు చెప్పిన గురువులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు అన్నమాచార్య ఇంజ నీరింగ్ కళాశాలలో ప్రతి ఏడాది టాలింట్ మీట్ ప్రోగ్రామ్ ను నిర్వహించడం జరుగుతోందని, కావున విద్యార్థులు ఇలాంటి టాలెంట్ మీట్ లను సక్రమంగా సద్వినియోగం చేసుకొని వారి ప్రతిభను గుర్తించు కోవాలని పిలుపునిచ్చారు.

అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ మాట్లాడుతూ బుధ , గురువారం సీజీఆర్ టాలెంట్ మీట్‌ను అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా బుధవారం సివిల్, మెకానికల్, ఈసిఈ, ఈఈఈ విభాగాలలో పేపర్ ప్రజెంటేషన్స్, కల్చరల్ ఈవెంట్స్ ఉంటాయని, గురువారం సిఎస్ఈ , ఏఐడీఎస్, ఏఐఎంఎల్, ఎంసీఏ, ఎంబీఏ విభాగాలకు చెందిన ప్రజెంటేషన్స్ గురువారం ఉంటుందని తెలిపారు. తదుపరి డీన్ డాక్టర్ ఎం సుబ్బారావు మాట్లాడుతూ అనితరం ఏదో సంపత్తికి అద్వితీయ సృజన తోడైతే కళ్ళ ముందు అద్భుతాలు ఆవిష్కారం అవుతాయి. సృష్టికి ప్రతి సృష్టి లాంటి ఆవిష్కరణలతో ఇంకో నవశకాన్ని నిర్మించే అపర విశ్వకర్మలు సివిల్ ఇంజనీర్లని చెప్పుకొచ్చారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు హెచ్వోడీలు ప్రసంగించారు. చివరగా ముఖ్య అతిథి అయినటువంటి ప్రొఫెసర్ జయరాం రెడ్డిని కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి ఘనంగా సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్వోడీలు డాక్టర్ టి నరేష్ కుమార్, సివిల్ డిపార్టుమెంట్, డాక్టర్ సిహెచ్ నాగరాజు, ఈసీఈ, డాక్టర్ ఏ హేమంత్ కుమార్, ఈఈఈ డిపార్టుమెంట్ కన్వీనర్ డాక్టర్ ఓ హేమకేశవులలతోపాటు మెకానికల్ ఈ సివిల్ ఈసీఈ బ్రాంచ్ లకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సుభిక్ష పాలన, కాంగ్రెస్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర - బద్వేలు : దేశంలో, రాష్ట్రంలో కాని వ్వండి మంచి పరిపాలన రావాలంటే, కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ డి విజయ జ్యోతి పేర్కొన్నారు. బద్వేల్ సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ సిపిఎంతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో విజయ జ్యోతి మాట్లాడుతూ రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి అందించిన పరిపాలన మరల రావాలంటే ఆమె కూతురైన షర్మిల తోనే సాధ్యమని, పేద, బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని సంక్షేమం, అభి వృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లనే అవుతుందని నిరుద్యోగ సమస్య పోవాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆమె పేర్కొన్నారు. రేపు రాబోయేటువంటి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి తీసుకురావా లని ఆమె కోరారు. రాష్ట్రంలో ఉన్న దుష్ట చతుష్టయ పార్టీలను తరిమి కొట్టి, రాష్ట్రంలో కేంద్రంలో కాం గ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వాలని, దాని వల్లనే అభివృద్ధి ,సంక్షేమం రెండు సమానంగా జరుగుతా యని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు లభిస్తాయని కాబట్టి 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని ఆమె పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, కడపకు స్టీల్ ప్లాంట్, రైతులకు రుణమాఫీ, రైతులకు గిట్టుబాటు ధర ఇస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ డి విజయ జ్యోతి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, పివి రమ ణ, పి బాలు, రమణ, అనిల్, డివైఎఫ్ఐ నాయకులు మడియం చిన్న నాగార్జున సిపిఐ నాయకులు సిపిఐ నాయకులు ఇమన్యుల్ గూడూరు పెంచలయ్య మహిళా సంఘం నాయకులు కుమారి సలోమి కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి జకరయ్య రఘునాథరెడ్డి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపాకలో ప్రత్యక్షమైన దుప్పి

అడవిలో వదిలిన ఫారెస్ట్ అధికారులు

వేటగాళ్ల దాటికి పల్లెల్లో ప్రవేశిస్తున్న వన్యప్రాణులు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండలం లోని తాళ్ళపాక గ్రామంలో బుధవారం ఒక దుప్పి జనం మధ్యలోకి వచ్చి హడావిడి చేసింది. గాయల పాలైన దుప్పి ప్రాణ భయంతో దిక్కు తోచక తాళ్లపాక గ్రామంలో జనం మధ్య పరిగెడుతూ కొంతసేపు ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసింది.అంతలో ఎటు వెళ్లాలో తెలియక ఓ ఇంటిలో ప్రవేశించిన దుప్పిని గ్రామస్తులు అతి కష్టం మీద బంధించిన అనంతరం దుప్పి దప్పికను తీర్చి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దుప్పిని స్వాధీనం చేసుకున్న బీట్ ఆఫీసర్లు ఏ. లింగారెడ్డి, పి సుబ్బరాయుడులు పాలెం అవతల అడవిలో వదిలినట్లు అటవీ శాఖ ఉద్యోగి రవిశంకర్ తెలిపారు. అలాగే ఈమధ్య ఆంజనేయ స్వామి గుడి సమీపంలో ప్రధాన రహదారి వద్ద మరణించిన జింక లభ్యమైన విషయం పాటకులకు విధితమే, అదేవిధంగా వేటగాళ్ల నుంచి తప్పించుకోబోయి సమీపంలోని పల్లెల్లోకి దుప్పి ప్రవేశించి ఉండొచ్చని పలువురి అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

బియ్యం, సరుకులు రూ.5 వేలు నగదు వితరణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నగరంలోని స్థానిక ఏఎస్ఆర్ నగర్‌లో ఉన్నటువంటి క్రాంతి అనే ట్రాక్టర్ డ్రైవర్ గత మూడు నెలల క్రితం ప్రమాదవశాత్తు కాళ్ళు కోల్పోయాడు. దీంతో అతడి కుటుంబం రోడ్డు పాలు అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న స్త్రీ శక్తి సేవాసమితి బృందం వారు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. బుధవారం స్త్రీ శక్తి సేవా సమితి అధ్యక్షు రాలు బెడుదూరు బాల సరస్వతి ఆ కుటుంబానికి 3 నెలలకు సరిపడా మూడు బస్తాల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. వీటి విలువ రూ.10 వేలు కాగా కుటుంబ అవసరాల కోసం రూ. 5000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా సరస్వతి మాటాడుతూ క్రాంతి కుటుంబానికి అండగా నిలిచిన ప్రతీ దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

స్త్రీ శక్తి సేవా సమితి బృందానికి క్రాంతి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

ఎంపీగా మిథున్ రెడ్డి ఉండడం రాజంపేట ప్రజల దౌర్భాగ్యం : పోతుగుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట ఎంపీగా మిథున్ రెడ్డి ఉండడం రాజంపేట పార్లమెంట్ ప్రజల దౌర్భాగ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. మంగళవారం తన స్వగృహంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట ఎంపీగా మిథున్ రెడ్డి ఉండడం రాజంపేట ప్రజల దౌర్భాగ్యంఅని గడచిన పది సంవత్సరాల్లో వారు రాజంపేటకు చేసిన అభివృద్ధి శూన్యమని ముఖ్యంగా ఈ ప్రాంతానికి రావలసిన మెడికల్ కాలేజ్ ని వాళ్ళ సొంత ఊరికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో అందరికీ ఉపయోగపడే సాగునీరు తాగునీరుకు ఉపయోగపడే అన్నమయ్య డ్యాం కొట్టకపోయి సంవత్సరాలు గడుస్తున్న ఇంత వరకు బాధ్యతలకు గాని రైతులకు గాని పూర్తిస్థాయిలో న్యాయం చేయకపోగా నిన్న మదనపల్లి సిద్ధం సభలో మాట్లాడుతూ అన్నమయ్య డ్యాం పనులు శర వేగంగా జరుగుతున్నాయని సిగ్గుగా చెప్పడం చాలా సిగ్గుచేటు. కనీసం తట్టడం మట్టి కూడా ఎక్కడ ఎత్తిన పాపాన పోలేదు. డ్యామ్ నిర్మించడానికి ఎన్ని సంవత్సరాలు పడతాదో తెలియదు. అలాగే ఈ ప్రాంతం సస్యశ్యామలమైన ఈ ప్రాంతంలో మీ దౌర్జన్యాల కారణంగా ఎలాంటి కొత్త పరిశ్రమలు రాకపోగా ఈ ప్రాంతంలో ఎక్కువగా గ్రానైట్ వ్యాపారం జరుగుతుంది వారి దగ్గర కూడా ఒక బ్లేడుకు 45 వేల మామూలు వసూలు చేసిన ఘనత మీకే దక్కుతుంది. అలాగే ఢిల్లీలో జరిగిన మద్యం కుంభకోణం కేవలం 100 కోట్లైతే ఈ రాష్ట్రంలో మీ ఆధ్వర్యంలో జరుగుతున్న మద్యం కుంభకోణం వ్యాపారం వేలకోట్లలో ఉన్నది త్వరలో దీనిపైన సమగ్ర విచారణ జరిపి మిమ్మల్ని అందరిని జైలుకు పంపించే రోజులు ఎంతో దూరంలో లేదు అలాగే ఈ ప్రాంతంలో విచ్చలవిడిగా ఇసుక వ్యాపారం మట్టి వ్యాపారం చెట్లు వ్యాపారం చేసిన ఘనత మీకే దక్కుతుందన్నారు. సౌమ్యుడు వివాద రహితుడు మంచి పరిపాలన అధ్యక్షుడు అయినటువంటి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని బీజేపీ ఎంపీ అభ్యర్థిగా అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్, బిజెపి రైల్వే కోడూరు అసెంబ్లీ కో కన్వీనర్ గాదెల శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగ రాజు, పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, రాజంపేట మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ రేణు ప్రసాద్ రాజు, బీజేవైఎం నేత పి సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.